**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:297 | గురువారం ,మే 29 ,2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న బిఆర్ఎస్



- ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగులకు మోసం
- కెసిఆర్ కుటుంబంలో మాత్రం అందరికీ ఉద్యోగాలు
- కాంగ్రెస్ వచ్చాక 15 నెలల్లో 55 వేల ఉద్యోగాల భర్తీ
- బిఆర్ఎస్ నేతలు కనిపిస్తే ఎక్కడిక్కడ నిలదీయండి
- చదువుతోనే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని హితవు
- ఎస్సీ గురుకుల టాపర్లకు బహుమతులు అందించిన రేవంత్

గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఆడుకుందని, ఉద్యోగాలు ఇవ్వకుండా అడ్డుకున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండపడ్డారు. తమ ఇంట్లో ఉద్యోగాలు వస్తే చాలనే ధోరణిలో నిరుద్యోగులను మోసం చేసిందని అన్నారు. తమ ప్రభుత్వం హయాంలో మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. గతంలో కేసీఆర్ కుటుంబ సభ్యులకు మాత్రం ఉద్యోగాలు వచ్చాయని ఆయన వ్యంగ్యంగా అన్నారు. తెలంగాణ వస్తే.. ఉద్యోగాలు వస్తాయని భావించిన యువత ఆశలపై నీళ్లు చల్లారు. మాజీ సీఎం తన ఇంట్లో ఉద్యోగాలు ఇచ్చుకున్నారు గానీ, రాష్ట్రంలోని పేదలకు మాత్రం ఉద్యోగాలు ఇవ్వలేదు. తన ఇంట్లో వాళ్లు ఒక చోట ఓడిపోతే మరోచోట పదవులు ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చుకున్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల్లోనే 55వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసింది. ఇంకా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువత సంఖ్య లక్షల్లో ఉంది. పేజి 2లో

## కెసిఆర్‌తో మరోమారు హరీష్ రావు భేటీ



**కాళేశ్వరంపై లోతుగా చర్చించిన నేతలు**

కాళేశ్వరం కమిషన్ నోటీసులు అందిన నేపథ్యంలో ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు మూడున్నర గంటలగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై విచారణ జరుపుతున్న కమిషన్ ఇచ్చిన నివేదిక, అందించిన నోటీసులపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ నెల 5న కమిషన్ ముందు విచారణకు హాజరు కానున్నట్లు ఇప్పటికే నిర్ణయం తీసుకున్న కేసీఆర్, ముందు జాగ్రత్తగా కమిషన్ వద్ద ఉత్పన్నమయ్యే ప్రశ్నలు, వాటికి ఇవ్వాల్సిన సమాధానాలపై హరీష్‌రావుతో సమాలోచనలు జరిపినట్లు- సమాచారం. పేజి 2లో

## వ్యక్తిగత ఎజెండాతో విమర్శలు తగవు

**బిజెపి నేతలకు కిషన్ రెడ్డి క్లాస్**



2లో

## ఏసీబి వలలో ఇబ్రహీంపట్నం ఆర్ఐ

ఇబ్రహీంపట్నం: పట్టాదారు పాసు పుస్తకంలో స్థలాన్ని నమోదు చేసేందుకు లంచం




డిమాండ్ చేసిన ఆర్ఐను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో చోటుచేసుకుంది. సర్వే నంబర్ 355లో ఏడు గుంటల భూమిని నమోదు చేసేందుకు ఆర్ఐ కృష్ణ రూ. 12లక్షల లంచం డిమాండ్ చేశాడు. దీంతో విసిగిపోయిన బాధితుడు రూ. 9లక్షలకు బేరం కుదుర్చుకుని ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. దీంతో లంచం సొమ్ము తీసుకుంటుండగా

# మహానాడు రెండోరోజు

# టిడిపి జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు

- మహానాడు వేదికగా ఏకగ్రీవ ఎన్నిక
- ఎన్నికను ప్రకటించి..ప్రమాణం చేయించిన వర్ల రామయ్య
- బాబుకు మద్దతుగా పలువురు నామినేషన్లు
- గత 30 ఏళ్లుగా వరుసగా ఎన్నికవుతూ వస్తున్న చంద్రబాబు
- శక్తి ఉన్నంత వరకు ప్రజలకోసం పనిచేస్తానని బాబు హామీ

మిగతాది 2లో

# నాపై కార్యకర్తలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా



- »పార్టీలో నిజమైన కార్యకర్తలే సుప్రీం
- »కార్యకర్తలే అధినేతలుగా మహానాడు
- »కోవర్టు రాజకీయాలు సహించేది లేదు
- »వైఎస్ వివేకా హత్యలో నన్నే మోసం చేయాలని చూశారు
- »మహానాడు రెండోరోజు ప్రసంగంలో చంద్రబాబు

మిగతాది 2లో

# కెసిఆర్‌తో మరోమారు హరీష్ రావు భేటీ

మొదటిపేజీ తరువాయి
విజిలెన్స్ నివేదికలో పేర్కొన్న అంశాలు, ఎక్కడా లోపాలు జరిగాయన్న విషయాలపై పూర్తిగా ఆరా తీసినట్లు–, ఇది కాకుండా, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఏం సూచించింది? బ్యారేజీ కుంగడపై సాంకేతిక కారణాలు ఏమిటన్న దానిపై పూర్తి వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే కమిషన్ ఎదుట హాజరైన కొంతమంది రిటైర్డ్ ఇంజనీర్లతో కేసీఆర్ ఫోన్ ద్వారా మాట్లాడినట్లు–, కమిషన్ అడిగిన ప్రశ్నలు ఏమిటి? ఇంజనీర్లు ఇచ్చిన సమాధానాలు ఎలా ఉన్నాయన్న విషయాలపై కూడా ఆయన చర్చించినట్లు సమాచారం. మొత్తంగా సమాధానాలు సిద్ధం చేసుకుని కమిషన్ ముందుకు హాజరయ్యేలా కెసిఆర్ సన్నద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది.

# నాపై కార్యకర్తలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా

మొదటిపేజీ తరువాయి
కార్యకర్తలే నా హై కమాండ్.. వారే సుప్రీం అని టీడీపీ అధినేత, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు. పార్టీలో వారికే పెద్దపీట అన్నారు. టీడీపీ మహానాడులో రెండో రోజు ఆయన మాట్లాడుతూ.. మళ్లీ జన్మ ఉంటే తెలుగు గడ్డపై పుడతా అన్నారు.. కార్యకర్త నా హై కామాండ్.. కార్యకర్తె నా సుప్రీం అని స్పష్టం చేశారు.. తొలిసారిగా 65 మంది యువతకు సీట్లు ఇచ్చాం... ఎమ్మెల్యేలు, ఎంపీలు గెలిచారని గుర్తుచేశారు.. లోకేష్ 6 శాసనాలు ప్రవేశ పెట్టారు.. ఆయనకు ఉన్న నాలెడ్జితో మంచి ఆలోచనలు చేస్తున్నారు.. టీడీపీ కొత్తతరహా పరిపాలనకు శ్రీకారం చుట్టింది.. ఎప్పటికప్పుడు ప్రజాభిప్రాయం తీసుకుంటున్నాం అన్నారు.. కార్యకర్తలే అధినేతలుగా మహానాడు నిర్వహిస్తున్నాం.. కొన్ని నియోజకవర్గాల్లో ఓడినా మెజార్టీ వచ్చిందని వెల్లడించారు.. ఇక, గుండె పోటుతో వివేకానంద రెడ్డి మృతి చెందారు... ఆ నాడు నేనుకూడా నమ్మాను.. గొడ్డలితో నరకడం వల్ల మెదడు కూడా బయటకు వచ్చినా దాచారు అంటూ వైఎస్ వివేకా హత్య కేసుపై చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు.. ఆ రోజు సాయంత్రానికి అనేక మలుపులు తిప్పింది ఎవరో మీకు తెలుసు... మరుసటి రోజు నారాసుర రక్త చరిత్ర అని రాశారని ఫైర్ అయ్యారు. వివేకా హత్య కేసు విషయంలో నాలాంటి నాయకుణ్నే మోసం చేయగలిగారు. గుండెపోటుతో వివేకా చనిపోయారని ప్రచారం చేశారు.. అందరిలా నేనూ నమ్మాను. సాయంత్రానికి గొడ్డలిపోటు– విషయం బయటకి వచ్చింది. నాపై నెపం వేసేందుకు దుష్ప్రచారాలు చేశారని చంద్రబాబు మండిపడ్డారు.అయితే, మన దగ్గర ఉండే కొందరు కోవర్టు రాజకీయాలు చేస్తున్నారు.. తప్పులు చేసే ఎవరిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.. నేరస్తులు ఖబడ్దార్.. నా వద్ద మీ ఆగడాలు సాగవు.. కోవర్టులతో
రాజకీయాలు చేస్తే ఉరుకోను అని వార్నింగ్ ఇచ్చారు.. కోవర్టుల పట్ల జాగ్రత్తగా ఉండాలని పార్టీ నేతలకు సూచించారు సీఎం చంద్రబాబు.. పార్టీలోకి వలస పక్షులు వస్తాయ్.. పోతాయ్.. నిజమైన కార్యకర్త శాశ్వతంగా ఉంటాడని తెదేపా చంద్రబాబు అన్నారు. నేరస్థులు చేసే కనికట్టు– మాయపై అందరూ అప్రమత్తంగా ఉండాలి. కోవర్టులను పార్టీలోకి పంపాలనుకుంటే మీ ఆటలు సాగవు. సోషల్ మీడియాలో ఆడబిడ్డలపై దుష్ప్రచారాలు చేస్తే సహించం. ఆడబిడ్డలపై అసభ్యంగా ప్రవర్తించే వారికి అదే చివరి రోజు అవుతుందని చంద్రబాబు అన్నారు.

# వ్యక్తిగత ఎజెండాతో విమర్శలు తగవు

మొదటిపేజీ తరువాయి
తెలంగాణ బీజేపీ నేతలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన ముఖ్యనేతలతో సమావేశమై నేతలకు క్లాస్ ఇచ్చారు. కొందరు నేతలు వ్యక్తిగత ఎజెండాలో పని చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరికి వారు ఇష్టం వచ్చినట్లు– ప్రెస్ మీట్లు– పెట్టి వ్యక్తిగత దూషనలకు దిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. పార్టీ కార్యాలయాన్ని వ్యక్తి గత అవసరాలకు వాడుకుంటే ఊరుకునేది లేదని నేతలకు గట్టిగా చెప్పారు. పార్టీ ఆఫీసులో పార్టీ లైన్ ప్రకారమే మాట్లాడాలని సూచించారు. ఇక మీదట ప్రెస్ మీట్లు– పెట్టాలంటే అనుమతి తప్పనిసరి అని పేర్కొన్నారు. ఇది తనతో పాటు– అందరికీ వర్తిస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. బీజేపీ పార్టీ నేతలు హూందాగా ప్రవర్తించాలని సూచించారు.
బీజేపీ అంటే బాధ్యతగల పార్టీ అని సమాజంలోని అన్ని వర్గాలకు చెందిన పార్టీ అని కీలక వ్యాఖ్యాలు చేశారు. రాష్ట్రంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా పార్టీ ఆఫీస్‌ను ఆశ్రయిస్తున్నారని.. అలాంటి వారికి న్యాయం చేసేలా నేతలు పోరాటం చేయాలని సూచించారు. అలా కాకుండా, ఇష్టం వచ్చినట్లు– ప్రెస్‌మీట్‌లు పెట్టి వ్యక్తిగత దూషణలకు దిగుతే చర్యలు తప్పవని స్ట్రాం÷–రగ్ వార్నింగ్ ఇచ్చారు.

# జూన్ 2న రాజీవ్ యువవికాస కార్యక్రమం

**లబ్ధిదారులకు మంజూరు లేఖలు అందించాలి**

**జాబితా మేరకు కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి**

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డిప్యూటీ సిఎం భట్టి ఆదేశం**

రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2వ తేదీన అన్ని జిల్లాలలో రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారులకు సాంక్షన్ లెటర్ల పంపిణీ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఆయా జిల్లా ఇన్చార్జి మంత్రులకు లబ్ధిదారుల జాబితాను సమర్పించి వారి అనుమతితో జిల్లా కలెక్టర్లు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. బుధవారం భట్టి విక్రమార్క, రాష్ట్ర బి.సి.సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణా రావులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాజీవ్ యువ వికాసం పథకం అమలు ప్రగతిని అన్ని జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఆశలను ముందుకు తీసుకు వెళ్లే క్రమంలో గౌరవ ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా భావించి రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా 5 లక్షల మంది యువతకు 6 వేల 250 కోట్లతో స్వయం ఉపాధి కల్పించ నున్నారని భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ, లబ్ధిదారులకు నిజమైన లబ్ధి చేకూరే విధంగా యూనిట్ల ఎంపిక ఉండాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. తద్వారా ఎంచుకున్న యూనిట్ల ద్వారా యువతి యువకులకు ఆదాయ వనరుగా, లబ్ధిదారుని కుటుంబం ఆర్ధికంగా బలపడే విధంగా రాజీవ్ యువ వికాసం పథకం తొడ్పడాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. దశల వారిగా జరిగే లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# చిన్న వెంకన్న ఆలయంలో హనుమంతుని భజన!!



జనసముద్రంన్యూస్,ఏలూరుజిల్లా,ప్రతినిధిమే 28
ద్వారకాతిరుమలప్రముఖపుణ్యక్షేత్రమైనద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో తాళాలు లేకపోయినా తలుపులు తెరుచుకుంటాయి అని అధికారులు చెబుతున్నారు, ఇటీవల గ్రంథాలయం విషయమై అందులో గుమస్తాలుగా పనిచేసేవారు విజయ్‌కుమార్, లక్ష్మీనరసమ్మ ఈ ఇద్దరు గ్రంథాలయం గుమస్తాలుగా డ్యూటీలను చేసేవారు వీరిపై విభాగ సూపర్నెంట్ గిరిజరాణి పనిచేస్తారు, ఈ గుమస్తాలు ఇద్దరి దగ్గర గ్రంథాలయానికి సంబంధించి చేరోక తాళం ఉంటుంది, గ్రంథాలయంలో సక్రమంగా డ్యూటీ చేయకుండా గుమస్తా లక్ష్మీనరసమ్మ డ్యూటీని వేరొకరితో చేయిస్తూ తాళాలు పోగొట్టిన పట్టించుకోని సూపర్నెంట్ ఆలయ కార్యనిర్వహణాధికారి, సక్రమంగా డ్యూటీ చేసే విజయ్ కుమార్ ను ఆలయ కార్యనిర్వహణాధికారి మెమో పంపి డ్యూటీ సక్రమంగా చేయట్లేదు అని క్రమశిక్షణ చర్యలు తీసుకుని తాత్కాలికంగా విధులు నుండి తొలగించడం జరిగింది, అంటే గ్రంథాలయం గుమస్తా ఒకరైన లక్ష్మీనరసమ్మకు దేవాలయంలో అండగా ఉన్న అర్చకుడు మరియు ల్యాండ్స్, అగ్రికల్చర్ లీజస్, లీగల్ విభాగాల పర్యవేక్షకుడిగా దేవస్థానం వారికి అదనపు బాధ్యతలు చేస్తున్న రొంపిచర్ల హనుమంతచార్యులు ఉండడంవల్ల ఆమె తాళం పోగొట్టిన పట్టించుకోకుండా 15 రోజులు డ్యూటీ చేయకపోయినా ఆమెను గ్రంథాలయం గుమస్తా నుండి మరలా పరిపాలన విభాగంలోనికి మార్చడం జరిగింది, ఈ లక్ష్మీ నరసమ్మ గారి కుమారునికూడాఈహనుమంతఆచార్యులు దేవాలయం అర్చక సహాయకుడిగా నియమించడం జరిగింది, ఈ విధంగా దేవాలయంలో ఇంత జరుగుతున్న కేవలం సంతకానికిమాత్రమేపరిమితమైనకార్యనిర్వాహణాధికారి వారు ఏమి చేస్తున్నట్లుఅనిభక్తులు, గ్రామస్తులు నివ్వెర పోతున్నారు, ఈ దేవాలయంలో కార్యనిర్వహణాధికారిగా ముందు పని చేసిన త్రినాధ రావు ఉన్నప్పుడు కూడా ఇలాంటివి ఏ తప్పులు జరగలేదు, కొంతమంది భక్తులు గ్రామస్తులు అయితే శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి కొత్తగా కార్యనిర్వహణ అధికారిగా బాధ్యతలు చేపట్టిన వారా లేక హనుమంత ఆచార్యుల అని ముక్కున వేలు వేసుకుంటున్నారు, ఏది ఏమైనా గ్రంథాలయం గుమస్తాగా ఒకరైన విజయ్ కుమార్ ను డ్యూటీ విషయంలో కక్ష సాధింపు అని తెలుస్తుంది, విజయ్ కుమార్ డ్యూటీని తనకు ఇస్తారా లేదా అని వేచి చూడాలి, స్వామి వారి దేవాలయంలో అండదండలు ఉన్నవారు ఎన్ని తప్పులు చేసినా ఉద్యోగానికి ఏ భయం ఉండదన్నమాట

# టిడిపి జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి
తెదేపా జాతీయ అధ్యక్షుడిగా మరోసారి చంద్రబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు మహానాడు వేదికగా పార్టీ ఎన్నికల కమిటీ ఛైర్మన్ వర్ల రామయ్య ప్రకటించారు. అనంతరం ఆయన అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీనేతలు చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. 1995లో మొదటి సారిగా చంద్రబాబు పార్టీ పగ్గాలు చేపట్టారు. గత 30 ఏళ్లుగా అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తెదేపాలో ప్రతి రెండేళ్ల కోసారి అధ్యక్షుడి ఎన్నిక జరుగుతుంది. టీ–డీపీ నాయకులంతా ఆయన్ను ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. 1995లో చంద్రబాబు తొలిసారి తెలుగుదేశం పార్టీ పగ్గాలు చేపట్టారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆయన ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నికవుతున్నారు. మహానాడు రెండవ రోజున పార్టీ అధ్యక్ష పదవికి సంబంధించి చంద్రబాబు నామినేషన్లను పలువురు నేతలు ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనలకు పార్టీ నేతలంతా మద్దతు తెలిపారు. దీంతో చంద్రబాబు నాయుడు టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. చంద్రబాబును జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల కమిటీ చైర్మన్ వర్ల రామయ్య మహానాడు వేదికపై ప్రకటించారు. చంద్రబాబు పార్టీ పగ్గాలు చేపట్టాక.. కడపతో కలుపుకుని ఇప్పటి వరకు 25 మహానాడులు నిర్వహించారు. కరోనా నేపథ్యంలో రెండేళ్లు జూమ్ ద్వారా మహానాడు నిర్వహించారు. చంద్రబాబును 12వ సారి టీడీపీ అధినేతగా మహానాడు ఎన్నుకుంది. అనంతరం జాతీయ పార్టీ అధ్యక్షుడిగా చంద్రబాబుతో వర్ల రామయ్య ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. దేవుడు ఇచ్చిన శక్తితో పార్టీని సమర్థంగా నడిపించేందుకు కృషి చేస్తానని అన్నారు. మరోసారి జాతీయ అధ్యక్షుడిగా ఎన్ని–కై–న అనంతరం మహానాడులో పార్టీ శ్రేణులనుద్దేశించి ఆయన ప్రసంగించారు. నా ఎంపికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. తెలుగు జాతి ఉన్నంత వరకు తెదేపా ఉంటుంది. నా బలం, బలగం తెదేపా. నాపై కార్యకర్తలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా. మహానాడులో ఆరు శాసనాలపై అర్థవంతంగా చర్చలు జరిగాయి. రాబోయే 40 ఏళ్లకు ప్రణాళిక రచించుకున్నాం. నక్సలిజం రూపుమాపడానికి నిరంతరం పోరాడిన పార్టీ తెదేపా. రాయలసీమలో ఫ్యాక్షనిజం తుదముట్టించి అభివృద్ధికి బాటలు పరిచాం. రాయలసీమ రాళ్ల సీమ కాదు..రత్నాల సీమగా మారుస్తానని చెప్పాం. కోనసీమ కంటే సంపదలో అనంతపురం ముందుండడానికి తెదేపా కారణం. హైదరాబాద్‌లో మత ఘర్షణలను పూర్తిగా కట్టడి చేశాం. తెదేపా అధికారంలో ఉంటే అందరికీ రక్షణ ఉంటుంది. 2027 నాటికి పోలవరం పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. హంద్రీనీవా కింద చివరి భూములకు నీళ్ల కోసం రూ.3,800 కోట్లు– ఖర్చు చేశాం. పోలవరం తర్వాత హంద్రీనీవాకు భారీగా ఖర్చు చేస్తున్నాం. వెలిగొండతో పాటు– మిగతా ప్రాజెక్టులను పూర్తి చేస్తాం అని చంద్రబాబు అన్నారు.

# విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న బిఆర్ఎస్

మొదటిపేజీ తరువాయి
బుధవారం హైదరాబాద్‌లోని బాబూ జగజ్జీవన్‌రామ్ భవన్‌లో ఎస్సీ గురుకులాల్లో టెన్త్, ఇంటర్ చదివి.. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా బహుమతుల ప్రదానం చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత పదేళ్లలో ఉద్యోగాల భర్తీకి ఎందుకు నోటిఫికేషన్లు ఇవ్వలేదంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన నిలదీశారు. పీజీలు చేసిన విద్యార్థులు ఎంతో విలువైన కాలాన్ని కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకున్న పిల్లలకు తాము ఉద్యోగాలు ఇస్తున్నామని తెలిపారు. ఒక్క ఏడాదిలోనే 59 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు. గత 15 ఏళ్లుగా గ్రూప్–1 పరీక్షలు నిర్వహించలేదన్నారు. తమ హయాంలో 563 గ్రూప్–1 పోస్టులు భర్తీ చేస్తున్నామని వివరించారు. గ్రూప్–1లో 89శాతం పోస్టులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు దక్కాయని సీఎం రేవంత్ రెడ్డి సోదాహరణగా వివరించారు. ఈ రోజు అంటే బుధవారం తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి జయంతి అని గుర్తు చేశారు. వారి స్ఫూర్తిని కొనసాగించేం దుకు తెలుగు యూనివర్సిటీకి వారి పేరు పెట్టుకున్నామన్నారు. కోటిలోని మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టుకున్నామని తెలిపారు. ప్రజల కోసం పాటుపడిన వారే చరిత్రలో నిలిచిపోతారని ఆయన స్పష్టం చేశారు. జవహర్ లాల్ నెహ్రూ, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తోందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. కులం వల్ల ఎవరికీ గుర్తింపు రాలేదు... మంచి చదువుతోనే అందరికీ గుర్తింపు వచ్చిందని చెప్పారు. ఆత్మనూన్యత భావాన్ని వీడాలంటూ దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. వారిలోని ఆత్మనూన్యత భావాన్ని తొలగించేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు బర్రెలు, గొర్రెలు, చేపలు వంటి స్కీములు తెచ్చారని గుర్తు చేశారు. కానీ మీకు చదువు చెప్పి రాజ్యాధికారంలో భాగస్వాములను చేస్తామని ఎందుకు చెప్పలేదంటూ బీఆర్ఎస్ నేతలను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు.
ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకుండా పదేళ్లు నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడింది వాస్తవం కాదా? అని ఆ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. కానీ మేం మొదటి ఏడాదిలోనే 59 వేల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేశామని స్పష్టం చేశారు. మొదటి ఏడాదిలోనే ఇన్ని ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని తెలిపారు. అంతేకాదు గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించి ఫలితాలు సైతం విడుదల చేశామన్నారు. కానీ నోటికాడి కూడును కింద పడేసినట్లు–.. రాజకీయ కుట్రతో నియామక పత్రాలు ఇవ్వకుండా అడ్డుకున్నారని గత ప్రభుత్వ పెద్దలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లలో గ్రూప్ 1 పరీక్షలు కూడా నిర్వహించని పార్టీలు కోర్టులో కేసులు వేసి అడ్డుకుంటున్నారన్నారు. అందుకే ఇది సామాజిక సమస్యగా మారుతోందని పేర్కొన్నారు.వాళ్లింట్లో ఎన్నికల్లో ఓడిపోతే ఆరు నెలలు తిరగకుండానే ఇంకో ఉద్యోగం ఇచ్చుకున్నారని బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్‌రెడ్డి నిప్పులు చెరిగారు. కానీ మీకుమాత్రం ఉద్యోగాలు రాకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. అలాంటి వారు మీకు ఎదురైతే ప్రశ్నించండంటూ యువతకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మొదటి పాతికేళ్ల వయసు వరకు బాగా చదువుకుంటేనే మీరు మీ జీవితంలో రాణిస్తారన్నారు. తప్పుదారి పడితే కన్న తల్లిదండ్రులు తలదించుకునే పరిస్థితి ఉంటుందని విద్యార్థులకు ఆయన కీలక సూచన చేశారు. అలాంటి పరిస్థితులు ఎప్పుడూ తెచ్చుకోవద్దంటూ విద్యార్థులకు హితవు పలికారు. కష్టపడండి.. సెల్ఫ్ కాన్ఫిడెన్స్‌తో రాణించి తల్లిదండ్రులకే కాదు.. రాష్ట్రానికి గర్వకారణంగా నిలవాలని విద్యార్థులకు సూచించారు. వందేళ్ల ఉస్మానియా చరిత్రలో తొలిసారిగా దళితుడిని వైస్ చాన్స్‌లర్‌గా నియమించిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. విద్యా కమిషన్ చైర్మన్‌గా ఆకునూరి మురళిని నియమించామని గుర్తు చేశారు. అలాగే అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్‌ను ప్రజా ప్రభుత్వంలో ఎంపిక చేసుకున్నామని వివరించారు. వీరందరికీ కేవలం కులం ప్రాతిపదికన గుర్తింపు రాలేదు.. చదువుకున్నారు కాబట్టే వారికి ఈ గుర్తింపు వచ్చిందని విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందన్నారు. అన్ని రంగాల్లో మీరు రాణించాలని మనస్ఫూర్తిగా తాను కోరుకుంటు–న్నానని తెలిపారు. సమాజంలో రుగ్మతలు, అసమానతలు తొలగించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు.చాలా మంది మహనీయులకు గుర్తింపు తెచ్చింది కులం కాదు.. చదువు మాత్రమే. ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే చదువుతోనే సాధ్యమవుతుంది. సమాజంలో రుగ్మతలు, అసమానతలు తొలగించాల్సిన అవసరం ఉంది. యంగ్ ఇండియా నా బ్రాండ్.. నా బ్రాండ్ అంబాసిడర్లు మీరే అని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు విద్యార్థులు ఏర్పాటు చేసిన చిత్రప్రదర్శనను సిఎ ఆసక్తిగా తిలకించారు.

# ఎన్టీఆర్ గారికి భారతరత్న ఇచ్చి సత్కరించండి.

- **ప్రధానమంత్రి గారికి ఎన్టీఆర్ అభిమాన సంఘం విజ్ఞప్తి.**

**జనసముద్రంమే 28 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు కోట్లాదిమంది తెలుగువారి అభిమాన నాయకుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్ టి రామారావు గారి 102 వ జయంతి వేడుకలు భద్రాచలంలో ఘనంగా జరిగాయి. ఎన్టీఆర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా రవికుమార్ ప్రసంగిస్తూ కోట్లాది మంది అభిమానించే కథానాయకుడు సంక్షేమ పథకాల సృష్టికర్త పేద, బడుగు బలహీన వర్గాల పెన్నిధి, ఎన్నికలలో పాల్గొనే ఆర్థిక స్తోమత లేనివెనుకబడిన వర్గాలవారు, ఆర్థికంగా స్తోమత లేని అనేకమంది



కి, ముఖ్యంగా మహిళలకు చట్టసభలలో, స్థానిక సంస్థలలోప్రజాప్రతినిధులుగా ఎన్నిక అయ్యే విధంగావారికి అవకాశం కల్పించిన స్వర్గీయ ఎన్టీ రామారావు గారు, సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు చేసిన సేవలను తెలియజేస్తూ, కేవలం10 శాతం మంది ప్రజలు మాత్రమే వరి అన్నం తినే రోజుల్లో అందరికీ బియ్యం లభించాలనే సదుద్దేశంతో రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టి కోట్లాదిమంది ప్రజలచే ఆరాధించబడిన మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు గారికి భారత అత్యున్నత గౌరవ పురస్కారమైన ..భారతరత్న.. ఇచ్చి స్వర్గీయ ఎన్టీఆర్ గారిని కేంద్ర ప్రభుత్వం సత్కరించా లని ఎన్టీఆర్ అభిమాన సంఘం అధ్యక్షులు రామా వజ్జలరవికుమార్ భారతప్రధానమంత్రి గౌ.. శ్రీ .నరేంద్ర మోడీ గారికి విజ్ఞప్తి చేశారు. ఎన్డీఏలో ప్రధాన పాత్ర పోషిస్తున్న ఏపీ ముఖ్యమంత్రి గౌ.. శ్రీ చంద్రబాబు నాయుడు గారు జోక్యం చేసుకొని స్వర్గీయ ఎన్టీఆర్ గారికి కేంద్ర ప్రభుత్వం వెంటనే భారతరత్న ప్రకటించే విధంగా కృషి చేయాలని ఎన్టీఆర్ అభిమానులు, తెలుగు ప్రజలు కోరుతున్నారు.

# ఉపాధి హామీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ ముందు ధర్నాను జయప్రదం చేయండి

- **తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య**

**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.28) జనసముద్రం న్యూస్ భువనగిరి:-**

కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వము అధికారం చేపట్టిన నాటి నుండి పెట్టుబడిదారులకు,కార్పొరేట్ శక్తులకు రాయితీలు కలిపిస్తూ పేదలకు మాత్రం బారాలు మోపుతున్నారని గ్రామీణ పేదలకు బువ్వ పెడుతున్న ఉపాధి హామీ చట్టాన్ని కూడా ఎత్తివేయాలని కుట్రలు చేస్తున్నారని ఈ కుట్రలకు వ్యతిరేకంగా ఉపాధి హామీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 30న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాలో ఉపాధి కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య పిలుపునిచ్చారు.బుధవారం రోజున భువనగిరి మండల పరిధిలోని హన్మాపురం గ్రామంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశానికి వెళ్లి కార్మిక సమస్యలను తెలుసుకొని అనంతరం వారి ఉద్దేశించి అంజయ్య మాట్లాడుతూ మోడీ 11



సంవత్సరాల పాలనలో ప్రజలపైన భారాలు మోపడం తప్ప వారికి చేసింది ఏమీ లేదని విమర్శించారు.దేశవ్యాప్త పోరాట ఫలితం 2005లో వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి అనేక రకాలైన కొర్రీలు పెడుతూ కొత్త కొత్త జీవోలు తీసుకొచ్చి చట్టాన్ని ఎత్తివేయాలనే కుట్ర చేస్తున్నారని విమర్శించారు.కూలీలకు రోజు కూలీ 600 ఇవ్వమంటే 307 రూపాయలు నిర్ణయించ 150 వందల నుంచి 200 రూపాయలు ఇవ్వడం ఏమిటి అని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి 6 కోట్ల పని దినాలు అవసరం ఉంటే 3 కోట్ల పని దినాలను కల్పించడమేమిటి అని కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని వారు ప్రశ్నించారు.చట్టంలో కార్మికులు తాగడానికి నీళ్లు,నీడ కోసం టెంటు,మెడికల్ కిట్టు లాంటి మౌలిక సౌకర్యాలు ఉంటే వాటిని అమలు చేయడం లేదని ఆవేదన వెలిబుచ్చారు.ఇప్పటికైనా ప్రభుత్వాలు రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న వేతనాలు విడుదల చేసి కొత్త జాబ్ కార్డులు ఇచ్చి నూతన పనిముట్లు కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్ వేతనాలు ఇచ్చి పర్మినెంట్ చేసి జీతాలు పెంచాలని,ప్రమాదంలో గాయపడిన కార్మికులకు ఉచిత వైద్యం అందించాలని,చనిపోతే 10 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని,సంవత్సరానికి 200 వందల రోజుల పని దినాలు కల్పించి రోజు కూలీ 600 ఇవ్వాలని కోరారు.వీటి సాధన కోసం 30వ తేదీన నిర్వహిస్తున్న ధర్నాలో ఉపాధి హామీ కార్మికులు వందలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ,మాజీ ఎంపిటిసి దయ్యాల లక్ష్మి,కార్మికులు కుమ్మేటి సునీత,సప్పిడి బాలమ్మ,రంగ గంగమ్మ,తోటకూరి లక్ష్మి,ముద్దసాని పద్మ,పన్నాల హరిత,రంగ శోభ,రంగ మనమ్మ,దుర్గం లక్ష్మి,మిరియాల కలమ్మ,దయ్యాల ఉమా,అమ్మగంటి సరిత,దుర్గం బాలమ్మ,సత్తమ్మ,భాగ్యరేఖ,హేమలత తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు ఉంటేనే రవాణా,ఆవు లెగధూడల తరలింపుపై నిఘా

- **అక్రమ రవాణా పై సమాచారం ఇవ్వాలి**
- **తాండూరు డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి**

**జనసముద్రం ప్రతినిధి తాండూరు (మే 29)**

బక్రీద్ సందర్భంగా ఎవరైన ఆవులు,లేగదూడలు తరలించాలన్న విక్రయించాలన్న అనుమతులు తప్పనిసరిగా కలిగి ఉండాలనీ తాండూరు డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి అన్నారు.డీఎస్పీ మీడియాతో మాట్లాడుతు వచ్చే నేల 7జరిగే బక్రీద్ పండుగ ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని



తెలిపారు.ముఖ్యాంగ ఆవులు లేగదూడలు అక్రమ రవాణా పై దృష్టిసారిస్తున్నామని తేలిపారు.ఎవరైనా ఆవులు లేగదూడలు తరలించే వారు తప్పనిసరి అనుమతి పత్రాలు కలిగి ఉండాలని చెప్పారు. అదేవిధంగా విక్రయించెవారు, కొనుగోలుదారులు కుడా సంబందిత అధికారుల నుండి దృవ పత్రాలు పొందాలన్నారు.మరోవైపు గోవుల అక్రమ రవాణా జరుగుతునట్లు తెలిస్తే గోరక్షకులు,కాని స్వయం సేవక సంఘాల ప్రతినిధులు డయల్ 100 కు గాని స్థానిక పోలిసులకు గాని సమాచారం అందించాలన్నారు.నేరుగా అడ్డుకొని దాడులకు పాల్పడటం పద్దతి కాదన్నారు.బక్రీద్ రోజు వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో పడేయకుండా మున్సిపల్ అధికారులు అందిచే బస్తాలలో అందజేయాలని సూచించారు.బక్రీద్ పండుగను ప్రశాంతంగ జరుపుకునేందుకు అందరు సహకరించాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ సంతోష్ కుమార్ ఉన్నారు.

# కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయండి

- **కొండమడుగు నర్సింహ్మా పిలుపు**

**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.28) జనసముద్రం న్యూస్ తుర్కపల్లి:-**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీలో పని చేస్తున్న కూలీలకు రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలని,సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని, ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం ఈ నెల 30న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాలో ఉపాధి హామీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు.బుధవారం రోజున తుర్కపల్లి మండల కేంద్రంలోని ఉపాధి హామీ పని ప్రదేశాన్ని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సందర్శించి వారి సమస్యలను తెలుసుకున్న అనంతరం నర్సింహా పాల్గొని మాట్లాడుతూ పనిచేస్తున్న కార్మికులకు వారం వారము కూలీ డబ్బులు ఎంత వస్తున్నదో తెలవకపోతే ఎట్లా అని అధికారులను ప్రశ్నించారు.పేస్లిపులు ఇవ్వకపోవడం,జాబ్ కార్డులో రాయకపోవడంతో ఉపాధి హామీ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఇప్పటికైనా వారం వారం ఎన్ని డబ్బులు వస్తున్నాయో కార్మికులకు



తెలియజేయాలని డిమాండ్ చేసినారు.కార్మికులు త్రాగడానికి గ్రామపంచాయతీల ద్వారా నీళ్లు ఇవ్వాలని ఉన్న జిల్లా వ్యాప్తంగా 99% గ్రామాలలో నీళ్లు అందించడం లేదని అన్నారు.కార్మికులు పనిచేస్తే కేవలం 150 నుంచి 200 రూపాయలు దాటడం లేదని ప్రభుత్వం నిర్ణయించిన కనీస కూలీ 307 రూపాయలన్నా కోలతలతో సంబంధం లేకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ నెల 30న ఉపాధి హామీ కార్మికులకు 600 కూలీ కోసం,సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కోసం,పట్టణాలలో ఉపాధి హామీ పనులను పెట్టాలని,పని ప్రదేశంలో తాగడానికి నీళ్లు,నీడ కోసం టెంటు,పని ప్రదేశంలో మెడికల్ కిట్టు ఏర్పాటు చేయాలని, గతంలో పనిచేసి పేర్లు తొలగించిన వారిని, నూతనంగా దరఖాస్తు పెట్టుకున్న వారికి జాబ్ కార్డులు ఇవ్వాలని,ప్రమాదంలో చనిపోతే 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, కార్మికులకు పనిముట్లు ఇవ్వాలని, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, వేతనాలు పెంచాలని, వాచర్లను సీనియర్ మేట్లను గుర్తించి అవకాశమున్న కాడ ఫీల్డ్ అసిస్టెంట్లుగా పెట్టాలని డిమాండ్స్ తో నిర్వహిస్తున్న ధర్నాలు ఉపాధి హామీ కార్మికులు,వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగిర్,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు తలారి మాతయ్య,రైతు సంఘం మండల నాయకులు కొక్కొండ లింగయ్య,సిఐటియు మండల నాయకులు గడ్డమీది నర్సింహ,ఫీల్డ్ అసిస్టెంట్ ఎస్.కే శాంద్ పాషా,కార్మికులు పుట్ట మమత,పాముల మంగ,గుండెబోయిన మల్లయ్య, అండాలు, లక్ష్మి, భాగ్యమ్మ, లావణ్య, భార్గవి, అనసూయ, వాణి, నరసయ్య, మౌనిక, లలిత, సక్కుబాయి, మంజుల, వరలక్ష్మి, విజయ, రేణుక, బుచమ్మ, భాగ్యలక్ష్మి, కిష్టమ్మ, జ్యోతి, వెంకటయ్య, సవిత, కవిత, అరుణ, చంద్రమ్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# పోతిరెడ్డి పేటలో చందుపట్ల వెంకటేష్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన చందుపట్ల జనార్ధన్

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా రిపోర్టర్ మే 28 హుజురాబాద్**





హుజురాబాద్ మండలంలోని పోతిరెడ్డి పేట గ్రామంలో సోషల్ వెల్ఫేర్ యూత్ అసోసియేషన్ పోతిరెడ్డి పేట ఆధ్వర్యంలో బుధవారం రోజు నిర్వహిస్తున్న చందుపట్ల వెంకటేష్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ ను వారి తండ్రి మరియు తెలంగాణ బీసీ సిటిజన్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు చందుపట్ల జనార్ధన్ ప్రారంభించినారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలు యువతలో మంచి క్రమశిక్షణను, ఐకమత్యాన్ని పెంపొందించడంతోపాటు,వారు శారీరకంగా దృఢత్వాన్ని కలిగి, మానసికంగా పరిపక్వతను పొంది, సమాజాభివృద్ధికి తమ వంతుగా తోడ్పాటు అందించడానికి ఉపయోగకరంగా ఉంటాయని అభిప్రాయపడినారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చందుపట్ల పరందాములు, ఉపసర్పంచ్ చందుపట్ల రాజేందర్,మంతెన సురేందర్ ,చందుపట్ల రాజీరు, మామిడి రమేష్ , టీమ్స్ కెప్టెన్లు బో ల్లె వేణి రాజు, బోళ్ల ప్రశాంత్, కంకణాల అంజి,తమ్మ ప్రదీప్,రాచర్ల సుమన్, బన్నీ మరియు గ్రామస్తులు మంతెన శ్రీనివాస్, జూపాక వెంకటేశ్వర్లు, కంకణాల అజయ్, తమ్మ రమేష్, గోగుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ మేకల సునీత...

**మల్కాజిగిరి, జనసముద్రం న్యూస్ 28 మే...**



మల్కాజిగిరి నియోజకవర్గం, గౌతంనగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పేర్కొన్నారు. బుధవారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని జ్యోతి నగర్ లో 42 లక్షల రూపాయలతో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ మేకల సునీత, సర్కిల్ అధికారులు ఏఈ దివ్య జ్యోతి తో కలిసి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో ప్రజలకు అవసరమగు రోడ్లు, డ్రైనేజీ నిర్మాణంతో పాటు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, బైరు అనిల్, కృష్ణ గౌడ్, కిట్టు, సిద్ధిరాములు, నర్సింగ్ రావు, కావాలి శ్రీనివాస్, హబీబ్, మల్లేష్ , రాజా, తోపాటు కాలనీవాసులు డానియల్, జ్యోతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో జీలుగా విత్తనాలు...

- **శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు**

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా రిపోర్టర్ మే 28 ఇల్లంతకుంట**



ఇల్లందకుంట మండల కేంద్రం లో మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు దేవస్థాన చైర్మెన్ రామారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా ఖరీఫ్ సీసన్ లో రైతులకు జీలుగా విత్తనాలను సబ్సిడీ పై పంపిణీ చేస్తుందన్నారు. ఇల్లంతకుంట ,సిరిసేడు, మల్యాల గ్రామాలలో 100 క్వింటాల జీలుగు బస్తాలు ఉన్నాయన్నారు. అవసరం ఉన్నటువంటి రైతులు వినియోగించుకోవాలన్నారు .మన ఇల్లంతకుంట మండలంలో అత్యధికంగా వరి సాగు చేస్తున్నారని అన్నారు. ఎరువుగా వాడే జీలుగ, విత్తనాలు సబ్సిడీపై కొనుగోలు చేసి ప్రతి యేటా మే నెల రైతులకు సరైన సమయం అని ఈ సంవత్సరం రుతుపవనాలు ముందుగా వస్తున్నాయని వాతావరణ శాఖ పలుమార్లు సూచించిందన్నారు . జీలుగా విత్తనాలను రైతులకు సరఫరా చేయడంలో వ్యవసాయ శాఖ అధికారులు పూర్తిగా నిమగ్నమయ్యారన్నారు. రైతులకు ఎలాంటి అవసరాలు ఉన్న సంబంధిత వ్యవసాయ శాఖ ఏవో,ఏఈఓ గార్లను సంప్రదించాలని అన్నారు. జీలుగు విత్తనాలు పొలంలో చల్లడం ద్వారా ఎరువుగా మారి అధిక పంట దిగుబడి వస్తుంది అని అన్నారు.

# విలియమూన్ ప్రీమియర్ లీగ్ సీజన్ - 1 రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించిన తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి



తాండుర్ పట్టణం లో స్థానిక విలియం మూన్ గ్రౌండ్ లో జీఎంకే బిల్డర్స్ అధినేత ముజీబ్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటిలని టాస్ వేసి బ్యాటింగ్ చేసి ప్రారంబించిన తెలంగాణ రాష్ట్ర చీఫ్ వీప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి విలియమూన్ మైదానం లో నిర్వహించే పోటీలో మహబూబ్ నగర్,సంగారెడ్డి,మెదక్,రంగారెడ్డి జిల్లాల నుండి దాదాపు 40 జట్లు పాల్గొంటున్నాయి.ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి ప్రచార కమిటీ సమన్వయకర్త కర్ణం పురుషోత్తం రావు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్, రవీందర్,వడ్డే శ్రీనివాస్, బిర్కెట్ రఘు,భగవాన్,లేబర్ సెల్ నాయకులు పునీత్ కుమార్,అయ్యుబ్, కాంతు, మరియు తదితరులు పాల్గొన్నారు

# నిశ్చితార్ధ వేడుకలో పాల్గొన్న చీఫ్ వీప్ మహేందర్ రెడ్డి

**జనసముద్రం వార్తలు ప్రతినిధి తాండూరు (మే 29)**



అంతారం రోడ్ ల గల శ్రీ కన్వెన్షన్ లో తాండూర్ మండల్ చిట్టిఘనపూర్ గ్రామానికి చెందిన ప్రభాకర్ రెడ్డి వదిన కూతురు నయనిక - సృజన్ రెడ్డి ల నిశ్చితార్ధ వేడుకలో పాల్గొని కాబోయే వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి వారితో పాటు టీపీసీసీ ప్రచార సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు,గడ్డలి రవీందర్,బీదర్ రాజశేఖర్,అబ్దుల్ కవి,బిర్కెట్ రఘు,భగవాన్,లేబర్ సెల్ నాయకులు పునీత్ కుమార్,అయ్యుబ్ ఖాన్,ఆనంద్ గౌడ్,కాంతు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఒయాసిస్ జనని యాత్రను ప్రారంభించిన ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్

- మాతృత్వం పట్ల గౌరవానికి ప్రతీక ఒయాసిస్ ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ ఎం వి డి అరుణ

**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.28)**
**జనసముద్రం న్యూస్ భువనగిరి:-**
భారతదేశంలో విశ్వసనీయ ఫర్టిలిటి కేర్ చెయిన్ గా పేరు పొందిన ఒయాసిస్ ఫెర్టిలిటీ మే నెలను మదర్స్ మంత్ గా వేడుక చేసుకుంటోంది. అందులో భాగంగా మదర్స్ డేని పురస్కరించుకొని,ఆంధ్రప్రదేశ్,తెలంగాణ వ్యాప్తంగా 35 రోజుల పాటు 35 పట్టణాల్లో 'ఒయాసిస్ జనని యాత్ర' పేరిట ఉచిత మొబైల్ ఫర్టిలిటి క్యాంప్ యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఐ.ఎం.ఏ అధ్యక్షులు డా. ప్రభాకర్,ఉపాఅధ్యక్షులు డా.ఇంద్రా మరియు ఒయాసిస్ ఫెర్టిలిటీ యొక్క ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ ఎం.వి.డి.అరుణ కలిసి ప్రారంభించారు.అనంతరం ఓయాసిస్ ఫెర్టిలిటీ సంస్థ వారు తెలంగాణ,ఆంధ్రలోని 14 పట్టణాల్లో క్యాంప్‌లు నిర్వహించి,400o జంటలకు ఉచిత ఫర్టిలిటీ స్క్రీనింగ్,సలహాలు అందించడంతోపాటు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని ముందున్న లక్ష్యాలు:తెలంగాణలో 20 అదనపు క్యాంప్‌లు నిర్వహించి,1000 జంటలకు ఉచిత సేవలు (రక్తపరీక్షలు,వీర్య విశ్లేషణ,నిపుణుల




కౌన్సెలింగ్) అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నమని తెలిపారు.ఈ సందర్భంగా ఐ.ఎం.ఏ అధ్యక్షులు డా.ప్రభాకర్ మాట్లాడుతూ ఫర్టిలిటీ సమస్యలు ఇప్పుడు సామాజిక-ఆర్థిక సవాళ్లుగా మారాయి.గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన వైద్య సదుపాయాలు అందకపోవడం వల్ల జంటలు నిరాశ చెందుతున్నారు.ఈ యాత్ర వారి ప్రయాణంలో వెలుగు వంటిది.ప్రతి పట్టణం,గ్రామంలోనూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉంది.ఒయాసిస్ ఫెర్టిలిటీకి నా కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఒయాసిస్ ఫెర్టిలిటీ ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ ఎం.వి.డి.అరుణ మాట్లా డుతూ, "సంతానలేమి అనేది ఇకపై ఒక వైద్యపరమైన అంశం మాత్రమే కాదు.పెరిగిపోతున్న జీవనశైలి సంబంధిత ఆందోళన కూడా. పీసీఓడీ,తల్లిదండ్రులు కావడంలో జాప్యం, ఒత్తిళ్లు వంటి వాటితో ముడిపడి ఉన్న కేసులు పెరిగిపోతున్న సందర్భంలో సత్వర డయాగ్నసిస్ ఎంతో ముఖ్యం.ఒయాసిస్ జనని యాత్ర ద్వారా మేం నిపుణుల సంరక్షణను,అధునాతన సంతాన సాఫల్య పరిష్కారాలను ప్రతీ గుమ్మం వద్దకు తీసుకెళ్లగలుగుతు న్నాం,మరీ ముఖ్యంగా ఈ తరహా సదుపాయాలు అంతగా అందుబాటులో లేని ప్రాంతాల్లో,తద్వారా సకాలంలో వారికి అండగా నిలుస్తూ,తల్లిదండ్రులం కావాలనే కోరిక ఫలించేలా చేస్తున్నాం.అవగాహనను అందుబాటుతో మిళితం చేయడం ద్వారా,ఆయా వ్యక్తులు తమ పునరుత్పత్తి ఆరోగ్యంపై అవగాహనతో కూడిన నిర్ణయాలు తీసుకోగలిగేలా సాధికారికతను అందిస్తున్నాం.ఒయాసిస్ ఫెర్టిలిటీ గురించి:2009లో ఏర్పాటు చేయబడిన ఒయాసిస్ ఫెర్టిలిటీ,భారత్ లో ఇది 19 నగరాల్లో 31 కేంద్రాలను కలిగిఉంది.తన అధిక ఐవీఎఫ్ సక్సెస్ రేటుకు పేరొందిన ఒయాసిస్ 1,00,000కు పైనా చిన్నారులను ఈ ప్రపంచంలోకి తీసుకువచ్చేందుకు తల్లిదండ్రులకు సాయపడింది. స్త్రీ, పురుషులకు విస్తృత శ్రేణికి చెందిన ఫెర్టిలిటీ కేర్ సేవలను అందిస్తున్న ఒయాసిస్,మెడికల్ కౌన్సెలింగ్, డయాగ్నసిస్ మొదలుకొని ఐవీఎఫ్, ఐయూఐ, ఐసీఎస్ఐ వంటి అధునాతన చికిత్సలతో పాటు ఫెర్టిలిటీ ప్రిజర్వేషన్ ఆప్షన్లను కూడా అందిస్తోంది. సమగ్ర ధోరణికి కట్టుబడిన ఒయాసిస్ శారీరక, భావోద్వేగ, ఆర్థిక ఆందోళనలను పరిష్కరించుకోవడంలో తోడ్పడుతోంది. చికిత్స ఫలితాలు మెరుగయ్యేలా థెరపీలు, పోషక మార్గదర్శకత్వాన్ని కూడా అందిస్తుంది.

# కూలీల వేతన బకాయిలు విడుదల చేయాలి,గ్రామీణపేదలకు ఉపాధి పని పెట్టాలి

- ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం కలెక్టరేట్ ఎదుట నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయండి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా జిల్లా నాయకులు గాడి శ్రీనివాస్

**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.28)**
**జనసముద్రం న్యూస్ బీబీనగర్:-**
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీల వేతన బకాయిలు విడుదల చేయాలనీ,గ్రామీణ పేదలకు ఉపాధి పనిని కల్పించాలని,రోజు కూలీ రూ. 600 ఇవ్వాలని,200 రోజుల పని దినాలు కల్పించాలని ఈనెల 30న కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న ధర్నాను ఉపాధి హామీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలనీ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘంజిల్లా నాయకులు గాడి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం రోజున బీబీనగర్ మండలం గొల్లగూడెం కొండమడుగు గ్రామాలలో జాతీయ



గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి కూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న గాడి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ పోరాటాల ఫలితంగా వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం ఎత్తివేయాలని చూస్తుందని అన్నారు. ఉపాధి హామీలో కొత్త కొత్త జీవోలు,రూల్స్ తెచ్చి కార్మికులను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. చట్టంలో దరఖాస్తు చేసుకున్న వారికి కొత్త జాబ్ కార్డులు,భార్యాభర్తలకు గడ్డపార, తట్ట, పార, కొడవలి, గొడ్డలి వంటి పనిముట్లు ఇవ్వాలని ఉన్న ఇవ్వడంలేదని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.గతంలో పని దగ్గర త్రాగునీరు,నీడకు టెంట్,మెడికల్ కిట్టు వంటి సౌకర్యాలు కల్పించి నట్లే ఇప్పుడు కూడా అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చట్టంలో ఉన్నట్టు సమ్మర్ అలవెన్సు,నాలుగు కిలోమీటర్ల దూరం దాటితే లోకల్ ఆటో చార్జీలు ఇవ్వాలని కోరారు.ఆధార్ కార్డుతో లింకు,ఆన్లైన్ పేమెంట్ చెల్లింపులు,కొలతలు ఆధారంగా వేతనాలు ఇచ్చే పద్ధతి రద్దు చేయాలని అన్నారు.సంవత్సరం 200 రోజులు పని దినాలు కల్పించాలని అన్నారు .పని ప్రదేశంలో ప్రమాదాలు జరిగితే ఉచిత వైద్యంతో పాటు,చనిపోతే 10లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని కోరుతూ ఈనెల 30న జరిగే కలెక్టరేట్ ధర్నాకు ఉపాధి హామీ కూలీలు,పేదలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎరుకల బిక్షపతి బండారు శ్రావణ్, ఫీల్ అసిస్టెంట్ మంద హేమలత, ఉపాధి కూలీల నాయకులు గుండెబోయిన లక్ష్మమ్మ, మొగిలి లక్ష్మమ్మ, గుండెబోయిన లక్ష్మయ్య, మేకల ఐలమ్మ, భాస్కర్, పెంటమ్మ, గుండబోయిన భారతమ్మ, మేకల సత్తమ్మ, మాదారం నరసమ్మ, బాత్క మమత, గుండెబోయిన లావణ్య, బాత్క కళ్యాణి,తెల్దురు మంజుల, మేకల ప్రేమలత, గుల్లని ఐలమ్మ, మంద శారదా, పడమటి లలిత, కడెం కొమరమ్మ, జవాజి లక్ష్మి, నీలమ్మ, మనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతన్న మేలుకో ఆరోగ్యాన్ని కాపాడుకో రసాయనాలు వద్దు సేంద్రియలు ముద్దు.

**జనసముద్రం న్యూస్ హన్మకొండ మే28:**
ఎల్కతుర్తి మండలం జగన్థపూర్ గ్రామంలో బిసిఐ ఉత్తమ పత్తి యాజమాన్య పథకం డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ప్రపంచ వన్యప్రాణి సం రక్షణ నిధి సహకారంతో నవక్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో శిక్షణకా ర్యక్రమాన్ని నిర్వహించారు. బీసీఐ మాస్టర్ ఫీల్డ్ ఫెసిలిటేటర్ వంగ రఘు మాట్లాడు తూ డబ్ల్యూహెచ్ ఓ జిహెచ్ఎస్ లో నిషేధిత అత్యంత విషపూరితమైన, పురుగుమందు లు మనుషుల ఆరోగ్యానికి పర్యావరణానికి అత్యధిక హాని కలిగిస్తాయని, మనుషుల ఆరోగ్యానికి దీర్ఘకాలంలో క్యాన్సర్ కారక జన్యుపరమైన హార్మోనుల్ల పైన ప్రభావం కలిగిస్తాయని భావితరాల పిల్లలలో కూడా శారీరక మానసిక వైకల్యాన్ని కలిగిస్తాయ ని రైతులు అర్థం చేసుకొని



వాటిని పూర్తిగా మానివేయాలని చెప్పడం జరిగింది. పర్యా వరణంపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాన్ని చూపి పక్షులు జలచరాలు మరియు జంతు వులకు ముప్పు వాటిల్లుతుందని రైతులకు తెలపడం జరిగింది.అక్కిపల్లి మౌనిక మాట్లాడుతూ పంట అవశేషాలను కాల్చడం వలన గ్రీన్ హౌస్ గ్యాస్ లు(కార్బన్ డై ఆక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్ ) గాలిలో కలిసిపోయి వాతావరణ మార్పులు ఏర్పడతాయని ఫలితంగా అధిక వర్షాలు లేదా వర్షాభావ పరిస్థితులు ఏర్పడతాయని. ఆ ప్రదేశంలోని మేలుచేసే సూక్ష్మ జీవులకి ప్రమాదం ఏర్పడుతుందని కావున పంట అవశేషాలు నేలలోకలియ దున్నడం వలన భూమిలో సేంద్రియ కర్బనం పెరుగుతుం ది. నేలలో పోషకాలు స్థాయి పెరగడం వల్ల కొంత వరకు భూమిలో రసాయన ఎరువుల ను తగ్గించుకోవచ్చు రైతులు పెట్టుబడి తగ్గిం చుకొని దిగుబడి పెంచుకోవడంతో పాటు వాతావరణ మార్పులును అరికట్టవచ్చని తెలుపారు. అనంతరం గ్రామ రైతులతో కలిసి ర్యాలీ చేస్తూ రైతన్న మేలుకోఆరో గ్యాన్ని కాపాడుకో రసాయనాలు వద్దు సేంద్రియలు ముద్దు అంటూ నినాదాలు పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిసిఐ సిబ్బంది, మోహన్, రాజేందర్, లత, రమేష్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ప్రతి మండల కేంద్రంలో దివ్యాంగ మహిళల చే షీ రాక్స్ సెంటర్ల ఏర్పాటు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- మహిళల ఆర్థిక ఉన్నతిని కాంక్షిస్తూ జిరాక్స్ సెంటర్ల కేటాయింపు
- రఘునాథ పాలెం తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో షీ రాక్స్ సెంటర్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**జనసముద్రంన్యూస్,ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి:**
ప్రతి మండల కేంద్రంలో దివ్యాంగ మహిళలచే షీ రాక్స్ సెంటర్ ఏర్పాటు చేస్తామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం రఘునాథపాలెం మండల తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఇందిరా మహిళా శక్తి పథకం లో మహిళల అర్థిక ఉన్నతిని కాంక్షిస్తూ గార్లపాటి



రమాబాయి కి మంజూరైన షీ రాక్స్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, మాట్లాడుతూమహిళలకు ఆర్థిక భద్రత కల్పిస్తూ, దివ్యాంగులకు ఉపాధి కల్పించేలా షీ రాక్స్ పేరిట ప్రభుత్వ కార్యాలయాల వద్ద కంప్యూటర్ తో కూడిన జిరాక్స్ సెంటర్ల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నామని, ఇందులో భాగంగా రఘునాథ పాలెం మండలం తహసిల్దార్ కార్యాలయం వద్ద షీ రాక్స్ సెంటర్ ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. తహసిల్దార్, ఎంపిడిఓ కార్యాలయాల వద్ద జిరాక్స్ షాపు కు మంచి డిమాండ్ ఉందని, దివ్యాంగులకు సౌకర్యవంతంగా ఉపాధి పొందే అవకాశం ఉందని అన్నారు. సిటిజన్ సర్వీస్ సెంటర్, స్కానింగ్, నామినేషన్ వంటి సౌకర్యాలతో భవిష్యత్తులో విస్తరణకు కూడా అవకాశం ఉంటుందని అన్నారు.సిటిజన్ సర్వీస్ సెంటర్, జిరాక్స్ షాపులను ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద దివ్యాంగులైన మహిళలకు ప్రతి మండల కేంద్రంలో తహసిల్దార్, ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ముందుగా దివ్యాంగులకు కేటాయించి జిరాక్స్ కేంద్రాలు ప్రారంభిస్తామని, అనంతరం దశల వారీగా మహిళలకు జన సంచారం అధికంగా ఉండే ప్రాంతాలలో షీ రాక్స్ సెంటర్ లను కేటాయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, రఘునాథ పాలెం మండల తహసీల్దార్ శ్వేత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాలో పైలట్ రోహిత్ రెడ్డి కు క్రేజ్



- రోహిత్ రెడ్డికి స్వాగతం పలికిన ఎన్నారైలు
- కిక్ ఆఫ్ మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

**జనసముద్రం ప్రతినిధి తాండూరు (మే 29)**
అమెరికా లో తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి కి క్రేజ్ కనిపించింది.పర్యటన కోసం వచ్చిన రోహిత్ రెడ్డి కి ఎన్నారైలు ఘన స్వాగతం పలికారు.అమెరికాలోని డెలివర్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు, బిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో భాగంగా కిక్ ఆఫ్ మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు రోహిత్ రెడ్డి అక్కడికి వెళ్లారు.మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి కి ఎన్నారైలు తాండూరు యువకుడు నవీన్ రెడ్డి,కొత్తూరు అభిషేక్ లు ఘనంగా స్వాగతం పలికారు.అదేవిదంగా జూన్ 7న రోహిత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్లలో అవకతవకలు..



- ఇష్టానుసారంగా కాంగ్రెస్ నాయకులు

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా రిపోర్టర్ జమ్మికుంట మే 28**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లలో అవకతవకలు జరుగుతున్నాయని రోడ్డెక్కిన గ్రామస్తులు. జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇష్టానుసారంగా తమ బంధువులకు వారికి అనుగుణంగా ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్లను కేటాయించడం జరిగింది అని లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించలేదు అని గ్రామస్తులు గ్రామ కార్యదర్శిని నిలదీయగా, గ్రామ కార్యదర్శి ఇందిరమ్మ కమిటీ ఇచ్చిన వారిని ఎంపిక చేయడం జరిగింది. మా చేతిలో ఏమీ లేదు అని తెలిపారు. గ్రామ కార్యదర్శి మాటలు విన్న గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించారు.. ఈ కార్యక్రమంలో దూడపాక సుశీల, తాళ్లపల్లి నాగరాజు ,ఎండి షాన్ పాషా ,రేళ్ళ తిరుపతి, అంబాల సమ్మక్క ,దేవునూరి విజయ, అంబాల భారత ,సందగళ్ళ మమత ,అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు

## కోరిన కోర్కెలు తీర్చే కొండంత దైవం శ్రీ పశుపతి నాథుడు..



- మోకాళ్లపై ప్రదక్షిణలు చేసి మొక్కలు చెల్లించిన భక్తులు ..

**జనసముద్రం న్యూస్ మే 28 ఎల్కతుర్తి మండలం**
ఎల్కతుర్తి మండల కేంద్రంలోనీ వల్భాపూర్ గ్రామం శ్రీ పశుపతినాథ్ స్వామి దేవాలయం లో వైశాఖ మాస అమావాస్య రోజు స్వామి వారికి పంచామృత అభిషేక పూజలు చేసి మోకాళ్లపై ప్రదక్షిణలు చేసి వారి మొక్కను చెల్లించు కున్నారని ఆలయ అర్చకులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి తెలియజేశారు ఎవరెవరు ఏమేమి మొక్కలు మొక్కుకుని స్వామివారికి మోకాళ్లపై ప్రదక్షిణలు చేసి మొక్కు చెల్లించుకోవడం ద్వారా స్వామివారు వారి కోర్కెలను తప్పక నెరవేస్తారని భక్తుల నమ్మకం అని అలాగే పూజ కార్యక్రమం లో పాల్గొన్న భక్తులందరికి తీర్థ ప్రసాదాలు అందించామని ఆలయ అర్చకులు తెలియచేశారు ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# హుజూర్నగర్ తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు తమ్మిశెట్టి రాములు ఆధ్వర్యంలో నందమూరి తారకరామారావు జయంతి ఉత్సవాలు

**జనసముద్రం న్యూస్ మే 29 జూన్ నగర్ నియోజకవర్గం అలవాల రవి**
హుజూర్నగర్ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు కోట్లాదిమంది తెలుగువారి అభిమాన నాయకుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్.టి రామారావు గారి 102 వ జయంతి వేడుకలు హుజూర్నగర్ పబ్లిసిటీ రాముడు గారి ఆధ్వర్యంలో రామారావు గారి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు తమ్మిశెట్టి రాములు మాట్లాడుతూ కోట్లాదిమంది అభిమానించే కథానాయకుడు సంక్షేమ పథకాల సృష్టికర్త పేద పొడుగు బలహీన వర్గాల పెన్నిధి ఎన్నికలలో పాల్గొనే ఆర్థిక స్తోమత లేని వెనుకబడిన వర్గాల వారు ఆర్థికంగా సోమత లేని అనేకమందికి ముఖ్యంగా మహిళలకు చట్టసభలలో స్థానిక సంస్థలలో ప్రజాప్రతినిధులు ప్రజా ఎన్నికయ్యా విధంగా వారికి అవకాశం కల్పించిన స్వర్గీయ ఎన్టీ రామారావు జయంతి నిర్వహించినారు సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు చేసిన సేవలను తెలియజేసినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గొల్ల గోపు నాగరాజు జక్కులరామకృష్ణ వేముల శంకర్ ఆవుల శ్రీను తదితరులు పాల్గొన్నారు



# మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

**జనసముద్రం న్యూస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి :**
ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం యడవల్లి గ్రామంలోని యోగానంద లక్ష్మి నరసింహ స్వామీ దేవాలయం పునః ప్రతిష్ట మహోత్సవానికి విచ్చేసిన భక్తులకు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ప్రారంభించారు..ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమ్మినేని రమేష్ బాబు, సామినేని వెంకటయ్య,కందిమళ్ళ వీరబాబు, మీగడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు..



# మహానాడుకు భారీగా ఒంటిమిట్ట టిడిపి శ్రేణులు

- కల్లుగీత కార్మిక శాఖరాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకటనరసయ్య

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మే 28:** కడపలో జరుగుతున్న మహానాడు రెండవ రోజు బుధవారం కార్యక్రమంలో ఒంటిమిట్ట మండలానికి చెందిన టిడిపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది. మంగళ బుధవారం జరిగిన మహానాడు లో పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొని దిగ్విజయం చేశారని కల్లుగీత కార్మిక శాఖరాష్ట్ర మాజీ డైరెక్టర్ ఒంటిమిట్ట మండల టిడిపి సీనియర్ నాయకుడు



కొమరా వెంకట నరసయ్య, అన్నారు. బుధవారం జరిగిన మహానాడు కార్యక్రమంలో ఒంటిమిట్ట మండలం నుంచి పామూరు సుబ్రహ్మణ్యం, చిన్న కొత్తపల్లి దేశం నాయకుడు కట్టా సుబ్బరాయుడు, సింగల్ విండో అధ్యక్షుడు నంది మండలం సుధాకర్ రాజు, గంగ పేరూరు, రాజగుడి పల్లె, ఎంపీటీసీల ప్రతినిధులు నల్లగొండ వెంకటసుబ్బారెడ్డి, పిడుగు సుబ్బారెడ్డి, రేవిళ్ళ బాలమున్నయ్య, మామిళ్ళ రామకృష్ణ, క్లాస్ వన్ కాంట్రాక్టర్ బిల్లా లక్ష్మి నర్సయ్య, మలకాటుపల్లె టిడిపి నాయకులు శ్రీనివాసుల రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది. జరగబోయే మహానాడు బహిరంగ సభకు ఒంటిమిట్ట మండలం నుంచి భారీ ఎత్తున టిడిపి అభిమానులను, కార్యకర్తలను, కర్షకులను కార్మికులను అలాగే మహిళలను తరలించడం జరుగుతుందని రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య తెలిపారు. మహానాడు మహాసభను దిగ్విజయం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పసుపు పండగ సందర్భంగా గువ్వల చెరువులో లక్ష మందికి భోజన ఏర్పాట్లు

- భోజన ఏర్పాట్లను పరిశీలించిన టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, మౌర్యా రెడ్డి, నిచ్చల్ నాగిరెడ్డి

**రామాపురం, జనసముద్రం న్యూస్ మే 28:** కడపలో నిర్వహించే మహానాడు కార్యక్రమం సందర్భంగా ఈనెల 29వ తేదీ రాయచోటి మీదుగా వచ్చే టిడిపి నాయకులు, కార్యకర్తలు, టిడిపి కుటుంబ సభ్యులకు భోజన వసతి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, మౌర్యా రెడ్డి, నిచ్చల్ నాగిరెడ్డి లు



పేర్కొన్నారు. బుధవారం గువ్వలచెరువు నందు ఏర్పాటు చేసే బోధన వసతులను, వాహన పార్కింగ్ స్థలాన్ని టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, మౌర్యా రెడ్డి, నిచ్చల్ నాగిరెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కడప పట్టణంలో మొట్టమొదటిసారిగా నిర్వహించే మహానాడు కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. మహానాడు కార్యక్రమానికి రాయచోటి మీదుగా వచ్చే టిడిపి నాయకులు కార్యకర్తలు, టిడిపి కుటుంబ సభ్యులు దాదాపు లక్ష మంది పైచిలుకు ప్రజలకు భోజన వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వాహనాలలో వచ్చే వారికి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రత్యేక వాహన పార్కింగ్ స్థలం కేటాయించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ గువ్వల చెరువు నందు భోజనం చేసి మహానాడు కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. ఈనెల 29వ తేదీ చివరి రోజు నిర్వహించే మహానాడు కార్యక్రమానికి రాయచోటి ప్రాంతం నుంచి పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ జయంతి.

- ఎన్టీఆర్ను స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుని మీద ఉంది
- రాయచోటి డిఎస్పీ యం.ఆర్. కృష్ణమోహన్

**రాయచోటి, జనసముద్రం న్యూస్ మే 28** అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో బుధవారం రోజు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు "జయంతి" సందర్భంగా.. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన రాయచోటి డిఎస్పీ శ్రీ.యం.ఆర్. కృష్ణమోహన్ .ఈ సందర్భంగా



డిఎస్పీ మాట్లాడుతూ.. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయులు, నటసార్వభౌముడు, స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి శ్రీ. నందమూరి తారక రామారావు . తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. సినిమా రంగంలో ఆయన సాధించిన విజయాలు, పౌరాణిక పాత్రలకు ఆయన ఇచ్చిన జీవం అద్భుతం. ఆయన ఒక గొప్ప నటుడుగానే కాకుండా, రాజకీయాల్లోకి వచ్చి సామాన్య ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన ప్రజా నాయకుడు. ఎన్నో విప్లవాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారు. ఆయన దార్శనికత, ప్రజల పట్ల నిబద్ధత అందరికీ ఆదర్శప్రాయం. ఈ సందర్భంగా, ఎన్టీఆర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల భద్రతకు, సమాజ శ్రేయస్సుకు మనమంతా కట్టుబడి ఉండాలని కోరుకుంటున్నాను. ఆయన చూపిన మార్గంలో పయనిస్తూ, అందరూ ఐక్యంగా, సురక్షితంగా జీవించడానికి కృషి చేద్దాం అంటూ డీఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్, యం.పెద్దయ్య, యస్ఐ లు, ఆర్ఎస్ లు, జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది, పోలీసు సిబ్బంది, మహిళా పోలీసులు, హోంగార్డులు పాల్గొని స్వర్గీయ "నందమూరి తారక రామారావు" చిత్ర పటానికి పుష్పాలు సమర్పించి, ఘనంగా నివాళు లు అర్పించారు.

# సుగవాసి భవన్ లో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

- యుగపురుషుడు నందమూరి తారక రామారావు కి 102 వ జయంతి
- ఆ తారక రాముని జన్మదినం మనకు పర్వదినం..
- 1984లో ఆనాడే స్వర్గీయ పాలకొండరాయుడు గాకి అభినందన పత్రం అందించిన స్వర్గీయ ఎన్టీఆర్
- ఎన్టీఆర్ జయంతి సందర్భంగా మహానేతకు నివాళి అర్పించిన టిడిపి కార్య నిర్వాహ కార్యదర్శి సుభాష్ ప్రసాద్ బాబు





**రాయచోటి జనసముద్రం న్యూస్ మే 28** రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులోని టిడిపి కార్యాలయంలో బుధవారం రోజు ఎన్టీఆర్ గారి 102 వ జయంతి కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, పెద్దఎత్తున మైనారిటీ నాయకులు, అభిమానులతో కలిసి రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు కారణజన్ముడైన ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి, కేక్ కట్ చేసి ఘనంగా నివాళు లు తెలియజేసారు, ఈసందర్భంగా సుగవాసి ప్రసాద్ బాబు గ మాట్లాడుతూ ఉమ్మడి కడప జిల్లాలో నందమూరి తారక రామారావుతో కలిపి పని చేసిన వారిని గుర్తు చేసుకుంటే మొదటగా మనకు గుర్తు వచ్చే పేరు స్వర్గీయ సుగవాసి పాలకొండరాయుడు . ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో మరణించేవరకు ఇదే పార్టీలో ఉండి 30 సంవత్సరాల పాటు ఎమ్మెల్యేగా, ఎంపీగా విజయ డంకా మోగించారన్నారు. స్వర్గీయ శ్రీ సుగవాసి పాలకొండ రాయుడు పేరు రాష్ట్రంలో తెలియని వారు ఉండరన్నారు. 1984 సంవత్సరంలోనే స్వర్గీయ పాలకొండరాయుడు నీతి,నిజాయితీని పొగుడుతూ, కష్టాల్లో ఉన్న తనకు అండగా నిలిచిన స్వర్గీయ శ్రీ పాలకొండరాయుడి గని అభినందిస్తూ అప్పట్లోనే స్వర్గీయ నందమూరి తారక రామారావు అభినందన పత్రం అందజేశారన్నారు. నేడు ఎన్టీఆర్ 102 వ జయంతి సందర్భంగా స్వర్గీయ పాలకొండరాయుడు బాటలోనే మనమందరం నడవలన్నారు. రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు తన తండ్రి ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ తెలుగుదేశం అధినేత ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ,ఆయన తనయుడు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ బాబుల వెన్నంటి నడుస్తూ,తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేస్తూ, టిడిపి నాయకులు కార్యకర్తలు అండగా నిలుస్తూ,రాయచోటి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ముందుకు సాగుతున్నారని పలువురు నాయకులు కొనియాడారు. ఈకార్యక్రమంలో టిడిపి సీనియర్ మైనారిటీ నాయకులు రసూల్ ఖాన్, గౌస్ పీర్, గౌస్ అలీ, మయాన ఇర్షాద్ ఖాన్, మునాఫ్, అభిద్, హోటల్ ఫరూక్,కరామత్, ఖాదర్ బాస్,మండి ఫరూక్, షేక్, మహమ్మద్, ఎర్ర మస్తాన్,, రెడ్డి బాషా, జిలాన్, ఇర్షాద్ బేగ్, సయ్యద్, ఉబెద్, సైఫుల్ల, సమీర్, తాజుద్దీన్, శాబుద్దీన్, ముజీబ్, శివాజీ కాదురు, ఒడెదు అన్వర్, ముస్తఫా, రఫీ,జిలాన్,సద్దాం హుస్సేన్,షబ్బీర్, రిజ్వాన్,అలీ, రియాజ్ అలీ, అల్లాబకష్,అఫ్రోజ్,కార్ రెడ్డిబాషా,వాజీద్ టిడిపి సీనియర్ నాయకులు మార్కాపురం వెంకటేశ్వర్లు, సుగవాసి శ్రీనివాసులు, మల్లూరు రెడ్డి వర ప్రసాద్, లాయర్ సతీష్ రెడ్డి,ట్రాక్టర్ రెడ్డన్న, మంత్రి రెడ్డయ్య,, సహదేవ, మనోహర్, సుధాకర్, తిక్క రమణ, రాజు, మండ్ల సతీష్, నాగ, కటారు శివ, రాంప్రసాద్ నాయుడు, బాల, శంకర,రాంబాబు, తిరుపాల్, మహేష్, వెంకటేష్,వాకా వాసు,అశోక్,ప్రదీప్, సూర్య రాయల్,పురం రెడ్డయ్య, శివ, ఎర్రశివ, అంగడి ప్రసాద్, బాలరాజు, చెన్నకృష్ణ నాయుడు, రామానాధరెడ్డి, ఉప్పునర్సింహులు, ఎద్దుల నాగరాజ, రెడ్డయ్య, చంద్ర, రాజేష్, రెడ్డిశేఖర్, విశ్వనాధ, చిన్నరెడ్డి, హర్ష రాయల్, జయచంద్ర రెడ్డి,రామచంద్ర ,రెడ్డయ్య, సాయిరాం రాజు, బడిశెట్టి రవి,మేస్త్రి రమణ, గాలివీడు ఆనంద్ బాబు, రామాంజులు నాయుడు, నరసింహులు నాయుడు,బుడ్డా జయశంకర్, తంగాల చంద్రమోహన్, తంగాల రెడ్డయ్య, తంగాల రెడ్డిశేఖర్, బుడ్డా వెంకటరమణ, చెంద్రాయుడు, సుబ్బనారాయణ, వేంకటాద్రి, శివయ్య,,మన్నేరు రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టపగలే వెలుగుతున్న విద్యుత్ దీపాలు: మదనపల్లి



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 28 మే 25:-** మదనపల్లె స్థానిక గవర్నమెంట్ సర్వ బోధన ఆసుపత్రి నందు పట్టపగలే వీధి దీపాలు వెలుగుతున్నాయి. విద్యుత్ వృధాను అరికట్టాలని ప్రభుత్వాలు చెబుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నందు స్తంభాలకున్న దీపాలు వెలుగుతున్నాయి దీంతో బిల్లుల భారం ఎక్కువవుతుంది. రోజు ఉదయం సాయంత్రం ఆన్ ఆఫ్ చేసే సిబ్బందిని నియమించిన వారి పట్టింపు కరువైంది. సిబ్బంది తీసుకునే జీతాని న్యాయం చేయడంలేదు.

# న్యూటన్స్ కళాశాలకు అటానమస్ స్టేటస్ గుర్తింపు.



**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 28.** మాచర్ల మండల పరిధిలోని న్యూటన్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలకు అటానమస్ స్టేటస్ గుర్తింపు లభించినట్లు, కళాశాల కళాశాల కరస్పాండెంట్ జొన్నా శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్ జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. కళాశాల సిబ్బందిని అభినందిస్తూ బుధవారం కళాశాలలో కార్యక్రమం ఏర్పాటు చేశారు. కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా జున్నా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుండి పల్నాడు ప్రాంతంలో నడపబడుతున్న న్యూట్రన్స్ ఇంజనీరింగ్ కళాశాల వారికి యు జి సి వారు అటానమస్ స్టేటస్ గుర్తింపు ఇవ్వడం సంతోషకరమన్నారు. గుర్తింపు కోసం కృషి చేసిన కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

# మహానాడు ఆఖరి రోజుకు పక్కగా బస్సులు ఏర్పాటు సర్వం సిద్ధం...



- రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.
- సబ్ కలెక్టర్ అతిధి సింగ్, మంత్రి పి.నారాయణ తో సమావేశమైన రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.

**రాయచోటి జనసముద్రం న్యూస్ మే 28** తెలుగుదేశం మహానాడు -2025 లో భాగంగా చివరి రోజైన బుధవారం నిర్వహించే బహిరంగ సభకు ఐదు లక్షల మంది వరకు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపోల నుండి కడపకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తామని, కార్యక్రమం అనంతరం అందరినీ సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కడప నారాయణ స్కూల్ లో సబ్ కలెక్టర్ , మంత్రి పి.నారాయణ సమీక్ష నిర్వహించారు.

# నూతన వదూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు..



**దామరచర్ల మండలం.మే 28. (జనసముద్రం న్యూస్):** మండల పరిధిలోని కల్లేపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ మాలోతు జనార్దన్ నాయక్ వారి కుమారుడి వివాహం కల్లేపల్లి గ్రామంలో వారి స్వగృహం నందు అంగరంగ వైభవంగా జరిగింది,ఇట్టి వివాహ వేడుకకు మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నల్లమోతు భాస్కరరావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.వారి వెంట ధీరావత్ పాచు నాయక్,బాషా నాయక్,వెంకటేశ్వర్లు,మేఘ నాయక్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు వున్నారు.

# నేడు మహానాడు వెళ్లే 60 వేల మంది టిడిపి శ్రేణులకు భోజన ఏర్పాట్లు



**ఒంటిమిట్ట ,జన సముద్రం న్యూస్, మే 28:** మహానాడు సందర్భముగా 29వ తేదీన రాజంపేట కడప హైవే మార్గాన ఉప్పరపల్లి దగ్గర సాయిబాబా దేవస్థానం దగ్గర రాజంపేట తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు సౌజన్యంతో దాదాపు 60 వేల మందికి భోజన సౌకర్యం కలిగించడం జరిగింది భోజనం ఏర్పాట్లను బుధవారం తెలుగుదేశం పార్టీ నాయకులు ఒంటిమిట్టమండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి మహేష్ రాజు శ్రీనివాసరాజు కొత్తపల్లి బొబ్బిలి రాయుడు ఉప్పరపల్లె టిడిపి లీడర్స్ బాబు పరిశీలించడం జరిగినది నెల్లూరు తిరుపతి చిత్తూరు అన్నమయ్య జిల్లాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ ఇక్కడ భోజనం చేసి మహానాడు ప్రాణంగానికి పోవాలని ప్రతి ఒక్కరికి తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు విజ్ఞప్తి చేశారు

# అల్లూరి జిల్లా గిరిజన,హరిజన



- విజిలెన్స్, మాని ట రింగ్ కమిటీ సభ్యునిగా దేవదాస్ వంతల ఎన్నిక

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది 29** ఏ. ఎస్. ఆర్. జిల్లా గిరిజన, హరిజన (SC/ ST )విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా వంతల దేవదాసు ను జిల్లా కమిటీలో ఎంపిక చేస్తూ అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఐ. ఏ.ఎస్.ఉత్తర్వులు జారి చేసారని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ ు-తెలిపారు. ఈ కమిటీలో జిల్లా కలెక్టర్ చైర్మన్ గా వ్యవహరిస్తారు. ఈ సందర్బంగా భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, సాగర సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు వంతల దేవదాసు జిల్లా కార్యాలయంలో ఉత్తర్వుల కాఫీని తీసుకున్నారు. ఈ సందర్భంగా దేవదాసు మాట్లాడుతూ గిరిజన సంప్రదాయ కళలు,సంస్కృతి,గిరిజన హక్కులకై సేవ చేస్తూ,ప్రజా ప్రతినిధిగా కొనసాగుతున్న నన్ను నా సేవలను గుర్తించి అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్సి,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా ఎంపిక చేసిన జిల్లా అధికారులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. తనకు దక్కిన హోదాతో ఎస్సి, ఎస్టీ వర్గాలపై అఘాత్యాల జరగకుండా అవగాహనా కల్పించడంలో అధికారులకు, ప్రజలకు కలుపుకొని వెళ్తానని పేర్కొన్నారు.

# ఎస్సీ ఎస్టీలకు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో 25 శాతం రిజర్వేషన్ అమలు చెయ్యాలి..

- **టిఆర్ జిఎస్ వ్యవస్థాపకులు ధీరావత్ రవి నాయక్ డిమాండ్.**



**మిర్యాలగూడ పట్టణం.మే 28.(జనసముద్రం న్యూస్):** మిర్యాలగూడ పట్టణంలో గల సబ్ కలెక్టర్ కార్యాలయం నందు విద్యాహక్కు చట్టం 2009 ద్వారా మిర్యాలగూడ పట్టణం తోపాటుగా డివిజన్ పరిధిలో ఉన్న ప్రైవేట్ ఇతర కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఎస్సీ,ఎస్టీల పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించుటకు తగిన విధముగా చర్యలు చేపట్టవలసిందిగా సబ్ కలెక్టర్ కి తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం ఆధ్వర్యంలో నాయకులు వినతిపత్రాన్ని అందచేశారు,అనంతరం టిఆర్ జిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ధీరావత్ రవి నాయక్ మరియు ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు ధీరావత్ శ్రీను నాయక్ ఇట్టి సందర్భంగా మాట్లాడుతూ 2025-26 విద్యా సంవత్సరం జూన్ మొదటి వారంలో ప్రారంభం అయ్యే తరుణంలో విద్య హక్కు చట్టం 2009 అమలు చేసేందుకు తగిన విధంగా విద్యాశాఖ ఉన్నతాధికారులకు ఆదేశాలను జారీ చేసి అమలు పరిచే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ద్వారా విజ్ఞప్తి చేయడం జరిగిందని అలాగే మిర్యాలగూడ పట్టణంలోని శ్రీ చైతన్య,నారాయణ విద్యాసంస్థలతో పాటుగా ఇతర ప్రతిష్టాత్మకమైన కార్పొరేట్ విద్యా సంస్థలు పుట్ట గొడుగుల్లా ఉద్భవించుతున్నాయని వారు అధిక ఫీజుల మీద ఉన్న వ్యామోహం పేద విద్యార్థుల విద్య మీద లేదని చట్ట విరుద్ధంగా ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు లక్షలలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న పరిస్థితి నెలకొన్నదని ఇట్టి గుత్తాధిపత్య విద్యా సంస్థలకు ముక్కుతాడు వేసేందుకు యూపి ఏ-1 ప్రభుత్వం 2009 లో విద్యాహక్కు చట్టం తెచ్చిందని కానీ నేటి వరకు ఆ చట్టం అమలు చేసేందుకు చర్యలు మాత్రం శూన్యమని కావున ప్రాంతీయ కార్యనిర్వాహక ప్రభుత్వ ఉన్నతాధికారిగా తగు చర్యలు తీసుకొని బడుగు బలహీన వర్గాల పేద పిల్లలకు విద్య అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశామని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనావత్ శ్రీను నాయక్,జిల్లా ఉపాధ్యక్షులు నాగు నాయక్,జిల్లా సహాయ కార్యదర్శి నరేష్ నాయక్,గణేష్ మరియు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కదిరి పట్టణ ప్రైమరీ ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది కొరత,డాక్టర్ల అందుబాటు సమస్యలపై ఆందోళన




**కదిరి,జన సముద్రం న్యూస్, మే 28:-** కదిరి పట్టణంలోని మౌనిక థియేటర్ సమీపంలో ఉన్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం)లో సిబ్బంది కొరత మరియు డాక్టర్ల అందుబాటు సమస్యలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ కదిరి మాజీ అధ్యక్షుడు ఖుదబక్ష్ ఆశ్రాఫ్ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఆసుపత్రిలో ప్రస్తుతం ఉదయం 9:30 నుండి 10:30 గంటల వరకు మాత్రమే డాక్టర్లు అందుబాటులో ఉంటున్నారు. 10:30 తర్వాత వచ్చే రోగులకు టోకెన్లు ఇవ్వడం లేదని,మరుసటి రోజు ఉదయం 9:30 నుండి 10:30 మధ్య మళ్లీ రావాలని సిబ్బంది సూచిస్తున్నారు.ఈ పరిస్థితి వల్ల రోగులు,ముఖ్యంగా కొత్తగా వచ్చే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ సమస్యను పరిష్కరించేందుకు ఆసుపత్రిలో సిబ్బంది సంఖ్యను పెంచాలని,అదనపు డాక్టర్లను నియమించాలని ఖుదబక్ష్ ఆశ్రాఫ్ కోరారు.ఈ విషయంలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మరియు గవర్నమెంట్ హాస్పిటల్స్ సూపర్డెంట్ హుస్సేన్ వెంటనే జోక్యం చేసుకొని,ఆసుపత్రి సేవలను మెరుగుపరచాలని ప్రజల తరపున విజ్ఞప్తి చేశారు.ప్రజల ఆరోగ్య సంరక్షణ అవసరాలను తీర్చేందుకు ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ కదిరి శాఖ తరపున ఖుదబక్ష్ ఆశ్రాఫ్ అధికారులను కోరుతున్నారు.

## వక్ఫ్ చట్టంపై అవగాహన లేకుండా పేద ముస్లింలను తప్పుదారి పట్టించడం సరి కాదు

- **బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సమివుల్లా**



**కదిరి జన సముద్రం న్యూస్, మే 28:-** నిన్నటి రోజున కదిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి షానవాజ్ భారతీయ జనతా పార్టీ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ,వక్ఫ్ సవరణ చట్టం పై కనీస అవగాహన లేకుండా పేద ముస్లింలను తప్పుదోవ పట్టిస్తున్న విధానాన్ని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సమివుల్లా తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వంలో అన్ని మతాలు, కులాలు,వర్గాల 140 కోట్ల ప్రజలను సమానంగా చూస్తూ "సబ్ కా సాథ్,సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్" అనేటువంటి నినాదంతో ముందుకెళ్తున్న పార్టీ భారతీయ జనతా పార్టీ అని,దేశంలోని 140 కోట్ల మంది భారతీయులంతా అభివృద్ధి చెందితేనే భారత్ వికసిస్తుందని,భారత్ విశ్వగురువు అవుతుందని సంకల్పించిన పార్టీ భారతీయ జనతా పార్టీ అని వివరించారు.పస్మందా ముస్లింల అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టం పై కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్న పార్టీలు,పెద్దలు తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఎన్ పి కుంట మాజీ మైనారిటీ అధ్యక్షుడు షేక్ ఇంతియాజ్, షేక్ చిన్న బాబా ఫక్రోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం





- **జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**

**పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,మే 28:-** యోగాతో శారీరక,మానసిక ఆరోగ్యం పెంపొందించు కోవచ్చుని,ప్రతి ఒక్కరూ యోగాను జీవనశైలిలో భాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పిలుపునిచ్చారు. యోగాంధ్ర -2025 కార్యక్రమంలో బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ వారి నేతృత్వంలో పుట్టపర్తి లోని విద్యాగిరి రోడ్డు పై పర్యాటక శాఖ యోగా దినోత్సవ కార్యక్రమం జ్యోతి ప్రజ్వల ను గావించి కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ వి. రత్న,జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే నెల జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రదర్శనలు నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. రాష్ట్ర ప్రజలను ఆరోగ్య వంతులుగా ఉంచేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని,యోగ సాధన ద్వారా మంచి ఆరోగ్యం పెంపొందించడం,తద్వారా ఆరోగ్యం పై ప్రజలు పెట్టే ఖర్చును తగ్గించడం తో పాటు, ప్రజారోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం పెట్టే ఖర్చులు తగ్గించి అభివృద్ధిని సాధించటం ప్రభుత్వ లక్ష్యం అన్నారు. వివిధ రకాల వృత్తులు, వ్యాపారాలు చేసేవారు యోగ సాధన చేస్తే తమ తమ వృత్తి ఉద్యోగాల్లో మరింత నైపుణ్యం సాధించి మెరుగైన ఫలితాలు సాధిస్తారన్నారు.చిన్న వయసు నుండే యోగ సాధన చేస్తే ఏకాగ్రత,జ్ఞాపకశక్తి పెరిగి విద్యార్థిని విద్యార్థులు తమ చదువుల్లో ముందంజ వేస్తారని వివరించారు.అందరికీ యోగాను చేరువ చేయాలనే మంచి లక్ష్యంతో జిల్లావ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు.జూన్ 21న విశాఖలో నిర్వహించే యోగా దినోత్సవ వేడుకల్లో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, మంత్రులు పాల్గొంటారని, అదేరోజు జిల్లాలో లేపాక్షి నందు కొన్ని వేలమంది యోగసనాలు ఆచరించేలా కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం సుమారు 2000 మందికి పైగా యోగ సాధకులతో కలసి జిల్లా కలెక్టర్,జాయింట్ కలెక్టర్ వివిధ శాఖల అధికారులు వేలాది ప్రజలతో కలిసి సామూహిక యోగా సాధన చేశారు.అనంతరం యోగా గురువులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నందమూరి తారక రామారావు జయంతి ని నిర్వహించిన మాచర్ల ఎమ్మార్వో కిరణ్ కుమార్.



**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్ మే 28.** పద్మశ్రీ అవార్డు గ్రహీత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102 వ జయంతి సందర్భంగా మాచర్ల తాసిల్దార్ కిరణ్ కుమార్ మాచర్ల ఎమ్మార్వో ఆఫీసు నందు జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల తాసిల్దార్ కిరణ్ కుమార్ తో పాటు అధికారులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## బి & జి మానవ హక్కులు మరియు అవినీతి నిరోధక సంఘం కార్యక్రమం



**జన సముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి** ఒంగోలులో జరిగినటువంటి మానవ హక్కుల మరియు అవినీతి నిరోధక సంఘం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మానవ హక్కులు-అవినీతి నిరోధక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గుండారెడ్డి మల్లికార్జున రెడ్డి అధ్యక్షతన రాష్ట్రస్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా బాపట్ల జిల్లా. నెల్లూరు జిల్లా. ప్రకాశం జిల్లా చైర్మన్ లను ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా దొనకొండ మండలంనెంబర్ గా ఆవుల వెంకట శివకృష్ణ నీ ఎన్నుకోవడం జరిగింది. దరిశి నెంబర్ గా వెంకటేశ్వర్ రెడ్డిని ఎన్నుకోవడం జరిగింది.

## ఈ నెల 30 న జరిగే కిసాన్ మోర్చా విస్తృతస్థాయి సమావేశం విజయవంతం చేయండి

- **కదిరి పట్టణ భారతీయ జనతా పార్టీ నాయకులు**



**కదిరి,జన సముద్రం న్యూస్,మే 28: -** భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం ఈనెల 30వ తేదీ శుక్రవారం స్థానిక ఎన్జీవో హెూమ్‌లో నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కిసాన్ మోర్చా రాయలసీమ రీజనల్ ఇన్‌చార్జ్ చింతా శరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లాలోని రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడమే ఈ సమావేశం ప్రధాన ఉద్దేశం.ఈ సమావేశానికి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమార్ స్వామి ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారని తెలిపారు.జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు వివిధ మోర్చాల నాయకులు,మండల అధ్యక్షులు,ముఖ్య కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొననున్నారు.ముఖ్యంగా ఈ సమావేశం ద్వారా బీజేపీ గ్రామ కమిటీల ఏర్పాటు ప్రక్రియకు బలమైన ఆదరణ అందించేలా చేయాలని నాయకులు అభిప్రాయపడ్డారు.ఈ సమావేశంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సామల కేశవరెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సమీఉల్లా,బీజేపీ నగర అధ్యక్షుడు పీట్ల కృష్ణ, సీనియర్ నాయకులు గుడ్డల వేమనారాయణ,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సినిమా థియేటర్లో తనిఖీలు నిర్వహించిన రెవిన్యూ , పోలీస్ అధికారుల జాయింట్ ఆపరేషన్.





**పల్నాడు బ్యూరో జన సముద్రం న్యూస్, మే 28.** పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని మాచర్ల నందు గల థియేటర్లలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు థియేటర్లలో సోదాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల ఎమ్మార్వో కిరణ్ కుమార్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. థియేటర్లో తీసుకున్న సేఫ్టీ మెజర్స్ , సరైన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా లేదా అనే అంశాలను పరిశీలించారు. థియేటర్ క్యాంటీన్లో ధరల పట్టికను ప్రేక్షకులకు ఏ రేటుకు అమ్ముతున్నారు అన్న దానిపై ఆరా తీసేయడం జరిగింది. టాయిలెట్స్ శుభ్రతను పరిశీలించడం జరిగింది.

# పట్లవీడు లో జరిగిన నందమూరి తారకరామారావు 102 వ జయంతి






**జనసముద్రం న్యూస్, మే 28, వెల్దుర్తి మండలం** పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని పట్లవీడు గ్రామంలో నందమూరి తారక రామారావు 102 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రాములవారి దేవాలయం వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బత్తుల ఏడుకొండలు, బీరవల్లి అక్కిరెడ్డి, బోయన చిన్న లింగయ్య, షేక్ మహబూబ్ బాషా, షేక్ చాంద్, పులివర్తి బసవాచారి, బూసి ప్రకాష్ నాయుడు, షేక్ ఇమాంస, గంగన బోయిన వెంకటేశ్వర్లు, అక్కెం చెన్నయ్య, పచ్చిపాల రాజేష్ , గంగన్న బోయిన కోటయ్య , పలుకూరి నాగేశ్వరరావు, నక్కా అంజి, మరియు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆర్ అండ్ ఆర్ నిర్వాసితుల తో అధికారుల ముఖా ముఖి కార్యక్రమంలో పాల్గొన్న పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.

**జనసముద్రంన్యూస్,పోలవరం మే 28**

ఏలూరు జిల్లా పోలవరం ఆర్ అండ్ ఆర్ నిర్వాసితులతో జిల్లా డీఆర్డీఏ పీడీ విజయరాజు బుధవారంముఖా ముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం లో సర్వస్వం కోల్పోయినా నిర్వాసితుల పట్ల ఎన్డీయే ప్రభుత్వం చిత్త శుద్ధిగా వ్యవహరిస్తోందన్నారు, ఇచ్చిన హామీల మేరకు ప్రతి నిర్వాసితులకు ఆ హామిలు అమలు పరిచేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేసారు. రాబోయే రోజుల్లో వరదలు వచ్చే నేపథ్యం నిర్వాసితులను అప్రమత్తం చేసే విధంగా ప్రతి ఒక్కరికి ఉపాధి కలిగే విధం గా అలాగే ప్రతి కుటుంబం ఆర్థిక అభివృద్ధి కై అటు ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమాలోచన చేస్తున్నారని, నిర్వాసిత ప్రజల్లో





ఉన్నత చదువులు చదువుకున్నవారికి ప్రతేకం గా ,ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించేందుకు,అలాగే రైతులకు వ్యవసాయానికి సంబంధించి ప్రత్యేక రుణాలకోసంఅధికారులతోససంబంధితమంత్రులతో చర్చిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

అలాగే నిరుద్యోగ యువత కోసం ప్రతిర్క వ్యాపారాలు వారికి ఉపాది కల్పించే దిశగా బ్యాంకర్లతో మాట్లాడి రుణసదుపాయాలు కల్పించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు,ఈ అవకాశాలను ప్రతి ఒక్క నిర్వాసిత ప్రజలు సద్వినియోగపరచుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి రాముల నాయక్,ఆర్డీవో ఎం.వి రమణ, వ్యవసాయ శాఖ ఏ.డి బుజ్జి బాబు తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లెలో కస్టమర్లపై కపిలేశ్వర చిట్ ఫండ్ నిర్వాహకుల దాడి

- ఏడాదికాలంగా రిఫండ్ చేయలేదని నిలదీయడంతో గొడవ
- ప్రొద్దుటూరు నుంచి వచ్చిన గుండాల చేతిలో దెబ్బలు తిన్న కస్టమర్లు
- కపిలేశ్వర్ చిట్ ఫండ్ మోసాలు వెలుగులోకి రావడంతో ధర్నాకు పూనుకున్న బాధితులు
- రంగంలోకి దిగిన పోలీసులు, దాడికి పాల్పడ్డ గుండాలతో పాటు రెండు కార్లను పోలీస్ స్టేషన్కు తరలింపు







**జనసముద్రం న్యూస్, మదనపల్లి, మే 28:**

అన్నమయ్య జిల్లా, మదనపల్లెలో కపిలేశ్వర్ చిట్ ఫండ్ నిర్వాహకుల మోసాలు వెలుగు చూశాయి. కోట్ల రూపాయల చిట్ లు నిర్వహించి, కంతుల కాలం పూర్తయినప్పటికీ తిరిగి కస్టమర్లకు నగదు మొత్తం చెల్లించక పోవడంతో ఏడాది కాలం పాటు కార్యాలయం చుట్టూ కాళ్లు అరిగేలా బాదితులు తిరిగారు. చెల్లిస్తాం ఆఫీసుకు రండని చెప్పిన చిట్ నిర్వాహకులు కస్టమర్లకు కొంత నగదునే అందజేసి, రెండు మూడు విడతల్లో మిగతా నగదు అందజేస్తామని చెప్పడంతో కంగు తిన్నారు. ఇదేమని నిలదీయడంతో ప్రొద్దుటూరు నుంచి వచ్చిన కేసి నాయుడి అనుచర గుండాలు కొందరు కస్టమర్లపై గొడవకు దిగి మూకుమ్మడిగా దాడి చేశారు. ఈ దాడిలో కపిల్ ఈశ్వర్ చిట్ ఫండ్ కంపెనీలో చిట్లు వేసిన మదనపల్లె పద్మావతి కళ్యాణ మండపం వద్ద కాపురం ఉండే రామ్మోహన్ రెడ్డి, రత్నకుమారి లు ఐదు లక్షల చిట్స్ రెండు వేయగా వాటి కలపరిమితి 2024 ఆగస్టు కే తీరిపోయిన రూ.10 లక్షలు చిట్ నిర్వాహకులు ఇవ్వలేదని బాదితులు ఆరోపించారు. వీరితో పాటు పట్టణంలో సుమారు 30 కోట్ల చిట్స్ నిర్వహణ జరిగినట్లు మరో బాదితురాలు రమ్యశ్రీ ఆరోపించారు. డబ్బు చెల్లించాలని నీలదీయడంతో నిర్వాహకులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని బాధితులు రోడ్డుపైకి చేరుకుని స్థానికులతో కలసి ఆందోళనకు దిగారు. రోడ్డు పైన ధర్నా చేస్తుండగా సమాచారం అందుకున్న రెండవ పట్టణ పోలీసులు, సిటిఎం రోడ్డు లోని చిట్ ఫండ్ వద్దకు చేరుకుని బాధితులతో మాట్లాడి గొడవ గల కారణాలను తెలుసుకున్నారు. చిట్ నిర్వాహకులు మోసాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలపై ప్రొద్దుటూరు నుంచి వచ్చిన గుండాల తో పాటు రెండు కార్లను స్వాధీనం చేసుకుని టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

ఈ విషయమై సీఐ రామచంద్ర మాట్లాడుతూ... బాదితులు దాడి విషయమై ఫిర్యాదు చేస్తే చిట్ నిర్వాహకులు, దాడికి పాల్పడ్డ వారిపై కేసు నమోదు చేస్తామన్నారు. అయితే డబ్బులు పంచాయతీ తాము చేయమని సీఐ తేల్చి చెప్పారు. కాగా కేసు దర్యాప్తులో ఉంది..

## తెలుగు ప్రజల హృదయాలలో ఎన్టీఆర్ స్థిరస్థాయిగా నిలిచిపోయారు : జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

### ఎన్టీఆర్ జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి జిల్లా ఎస్పీ





**పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,మే 28:**

తెలుగు ప్రజల హృదయాలలో ఎన్టీఆర్ స్థిరస్థాయిగా నిలిచిపోతాడని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు.బుధవారం పుట్టపర్తి పట్టణంలోని సాయి ఆరామం నందు

ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 102 జయంతి ఉత్సవాలనుఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూస్వర్గీయ ఎన్టీఆర్ జయంతిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించడం జరిగిందన్నారు.

స్వర్గీయ ఎన్టీఆర్ రైతు కుటుంబంలో జన్మించి అంచెల అంచెలగా ఎదిగిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. ప్రతి పేద ప్రజల కోసం రెండు రూపాయలకే కిలో బియ్యం ప్రవేశపెట్టిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. ఎన్టీఆర్ రాజకీయంగా ప్రవేశం తరవాత పేద ప్రజలు ఆత్మవిశ్వాసం కోల్పోకుండా ప్రజలలో ధైర్యం నింపారన్నారు.రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారు.ఎన్టీఆర్ స్ఫూర్తితోప్రతిఒక్కరుపనిచేయాలనిఆయనసూచించారు.ఆత్మ గౌరవానికి చిహ్నంగా నిలవడం తో పాటు తెలుగు సినీ రంగంలో చెరగని ముద్ర వేయడమే గాక రాజకీయ రంగం ద్వారా ప్రజలకు ఆయన చేసిన ఎనలేని సేవలకు గుర్తుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి యేటా మే 28న ఆయన జయంతిని రాష్ట్ర వేడుకగా జరపాలని నిర్ణయించింది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆయన సామాజిక న్యాయం, వికేంద్రీకరణ మరియు ప్రజా-కేంద్రీకృత పరిపాలన,అన్నిటికంటే ముఖ్యంగా పేదలందరికీ పక్కఇళ్ళ నిర్మాణం,రెండు రూపాయలకే కిలో బియ్యం వంటి అనేక మార్గదర్శక సంక్షేమ పథకాలకు ఎన్టిఆర్ శ్రీకారం చుట్టారు.అంతేగాక తెలుగు జాతి గౌరవాన్ని జాతీయ అంతర్జాతీయ స్థాయికి తీసుకు వెళ్ళడంలో ఎన్టి రామారావు ఎంతో కృషి చేశారు.శ్రీ సత్య సాయి జిల్లాలో హిందూపురం నియోజక వర్గం లో పలు పర్యాయాలు గెలిచి ముఖ్యమంత్రిగా ఉన్నాడని తెలిపారు.తండ్రి ఆస్తిలో మహిళలకు హక్కు ఉండే విధంగా కృషి చేశాడని తెలిపారు.మండల వ్యవస్థను ప్రవేశపెట్టిన ఘనత అతనికి దక్కింది.పట్వారి వ్యవస్థను రద్దు చేశాడు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీ రామారావు మంచి పరిపాలన దక్షుడని పేర్కొన్నారు.తెలుగు భాష పైన మంచి పట్టు కలిగిన వ్యక్తిని కొని ఆడారు.1983లో టిడిపి పార్టీ స్థాపించి కొద్దినెలల్లోనిముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించాడని పేర్కొన్నారు సాంఘిక వసతి గృహాలను, గురుకులాలను ప్రవేశపెట్టిన మహనీయుడని తెలిపారు.ఆత్మగౌరవానికి చిహ్నంగా నిలవడం తోపాటు తెలుగు సినీ రంగంలో చెరగని ముద్ర వేయడమేగాక రాజకీయ రంగం ద్వారా ప్రజలకు ఆయన చేసిన ఎనలేని సేవలకు గుర్తుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి యేటా మే 28న ఆయన జయంతిని రాష్ట్ర వేడుకగా జరపాలని నిర్ణయించింది.అంతకు మునుపు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ,డి ఆర్ డి ఏ పి డి నరసయ్య,సోముకోటిఆది,వైశ్రీనివాసులు,నారాయణ ,శంకర,ఎమ్మార్వో కళ్యాణ్ చక్రవర్తి,ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అన్న ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు

**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి..మే. 28.**

స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాలకు నివాళులర్పించి...
జయంతి కేక్ కట్ చేసిన టిడిపి నాయకులు
తెలుగుజాతి గుండె చప్పుడు స్వర్గీయ అన్న ఎన్టీఆర్: టిడిపి నాయకులు

గుడివాడ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ అన్న ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో నిర్వహించిన జయంతి వేడుకల్లో నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ముందుగా ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమమనేని బాబ్జి, డాక్టర్ గోర్జి సత్యనారాయణ, లింగం ప్రసాద్, చేకూరు జగన్మోహన్రావు తదితర నాయకులు పార్టీ శ్రేణులతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి.... జయంతి కేక్ కట్ చేశారు.



అనంతరం ర్యాలీగా ఎన్టీఆర్ స్టేడియం వద్దకు చేరుకున్న పార్టీ శ్రేణులు అక్కడ ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి జోహార్ ఎన్టీఆర్ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా పార్టీ నాయకులు మీడియాతో మాట్లాడుతూ.... సినీ రంగంలో మకుటం లేని మహారాజుగా అగ్రస్థానంలో ఉండి కూడా తెలుగు ప్రజల కోసం రాజకీయ రంగ చేసిన ఎన్టీఆర్ అణగారిన వర్గాలకు రాజ్యాధికారం కనిపిస్తూ, దేశ రాజకీయాలను ఎంతగానో ప్రభావితం చేశారన్నారు. ఎన్టీఆర్ పాలన, పేద వర్గాల సంక్షేమానికి ఆయన చేసిన కృషి చిరస్థాయిగా తెలుగు ప్రజల గుండెల్లో నిలిచిపోయి ఉంటుందని నాయకులు పేర్కొన్నారు.అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నాయకత్వంలో గుడివాడ అభివృద్ధి, ప్రజల శ్రేయస్సుకు తామంతా కృషి చేస్తున్నామని పార్టీ నాయకులు ఉద్ఘాటించారు.

ఎన్టీఆర్ జయంతి వేడుకల్లో టిడిపి నాయకులు పంద్రాజు సాంబయ్య ,గుత్తా చంటి, పెద్దు వీరభద్ర రావు,సొంటి రామకృష్ణ, షేక్ ఇబ్రహీం, గొర్ల శ్రీలక్ష్మి , గుండిమడ రాఘవేంద్రరావు, కంచర్ల సుధాకర్,పోలాసి ఉమయ్య, అడుసుమిల్లి శ్రీనివాస్,యార్లగడ్డ సుధారాణి, మాదాల సునీత, కోలా నెహ్రూ,బ్రహ్మయ్య, సమ్మెత బ్రహ్మాజీ, బొంబాయి శ్రీను గద్దం ప్రకాష్ దాస్, దాసు శ్యాం కుమార్, అద్దంకి కమల, రెడ్డి షణ్ముఖ, సయ్యద్ గఫార్, గొర్రెల పాండురంగారావు, పలువు టిడిపి నాయకులు, పార్టీ అనుబంధ విభాగాల నేతలు, పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## యోగ సాధన చేయడం ఎంతో అవసరం

**జనసముద్రం అన్నమయ్య జిల్లా వీరబల్లి, మే 28**



ఆరోగ్య పరిరక్షణను పెంపొందించుకునేందుకు ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో యోగా భాగం కావాలనీ ఎండిఓ నూర్జహాన్, ఏపిఎం ఖాదరవ లి,డాక్టర్ మనీషా ,డాక్టర్ ఉష హౌసింగ్ ఏఈ వెంకటేష్, పేర్కొన్నారు.

ఈరోజు ఉదయం స్థానిక ఎండిఓ ఆఫీస్ మైదానంలోమండల ఎంపీడీవో నూర్జహాన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన యోగాంధ్ర మెగా యోగ ఆసనాల కార్యక్రమంలో ఎంపీడీఓ పాల్గొని అందరితో సామూహికంగా యోగ ఆసనాలు వేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రజలందరికీ ఆరోగ్యకరమైన, ఆనందకరమైన జీవితం ఏర్పడాలని యోగా ఆంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. వీరబల్లి మండలంలో ఇంత ఆహ్లాదకరంగా యోగా కార్యక్రమాలు ఏర్పాటు చేసిన మండల యంత్రాంగం బృందానికి అందరికీ ముందుగా ప్రత్యేకంగా అభినందనలు, ధన్యవాదాలు తెలియచేసారు.

ఆరోగ్యరీత్యా ప్రజలందరూ యోగాను సాధన చేయడం ఎంతో అవసరం. మనదేశంలో మధుమేహవ్యాధి వెంటాడుతోంది. అది వచ్చాక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. శరీరంలోని వ్యవస్థలు సక్రమంగా పనిచేయవు. మనిషికి ఆరోగ్య సమస్యలు రాకుండా ఉండాలంటే రోజూ ఒక యాపిల్ తీసుకుంటే డాక్టర్ కు దూరంగా ఉంటారని మా చిన్నప్పుడు టీచర్లు, వైద్యులు చెప్పేవారు. నేటి ఆధునిక కాలంలో ఉన్న ఆహారపు అలవాట్లకు ప్రతి ఒక్కరికి ఏదో ఒక కరికులం ఆక్టివిటీ తప్పనిసరిగా ఉండాలిఅన్నారు. యోగ సాధన చేయడం, వాకింగ్ చేయడం, షటిల్, టెన్నిస్, ఫుట్బాల్ తదితర ఏదో ఒక క్రీడ ఆడడం ముఖ్యం. యోగా వల్ల శరీరం దృఢంగా మారడంతో పాటు మానసిక వికాసం కలుగుతుందని, ఎన్నో జబ్బులు తగ్గుతాయని నిరంతరం వ్యాయామం చేయడం చాలా మంచిదన్నారు. కోవిడ్ సమయంలో కరోనాతో భయంతో చాలామంది చనిపోయారని గుర్తు చేశారు. ప్రతిరోజు ఉదయం వాకింగ్ లేదా యోగ సాధన చేయాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో ఏఎన్ఎంలు , ఆశా వర్కర్స్, అంగన్వాడి వర్కర్స్ , సచివాలయ సిబ్బంది , ఎం ఎల్ హెచ్ పి సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## కడప లో జరుగుతున్న "టీడీపీ మహానాడు" కార్యక్రమంలో పాల్గొన్న పట్లవీడు టీడీపీ నాయకులు, కార్యకర్తలు

**జనసముద్రంన్యూస్, మే 28, వెల్దుర్తి మండలం:**

కడప లో జరుగుతున్న టీడీపీ మహానాడు కార్యక్రమంలో పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని పట్లవీడు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు బత్తుల అంకమ్మరావు , వెల్దుర్తి మండలటిడిపియూనిట్ఇన్చార్జ్ రొండి ఆంజినేయులు (యంఏ,ఎల్ఎల్ బి), బత్తుల రమణయ్య , తూము పుల్లయ్య మరియు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కడప మహానాడులో పాల్గొన్న నర్వకాట్ పల్లె తెలుగు తమ్ముళ్లు



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మే 28:**

బుధవారం కడపలో జరిగిన మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న ఒంటిమిట్ట మండలం నరవకాటిపల్లి గ్రామం లోని తెలుగు తమ్ముళ్లు హాజరయ్యారు తెలుగుతమ్ముళ్లతో కలసి 27,28,29 వ తేదీలలో జరిగే మహానాడు పండుగ కార్యక్రమంలో పాల్గొన్న మండల తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకుడు ఎస్. గఫార్ రహిమాన్, ఎస్.సి.సెల్సభ్యులుయం. పెద్ద సుబ్బయ్య, బి. గోవిందు, యం. వెంకటయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## :ప్రతి ఒక్క కుటుంబం ఆర్థికంగా బలంగా ఉంటేనే దేశ ఆర్థిక అభివృద్ధి

**28-05-2025: జనసముద్రం న్యూస్**
**కంకిపాడు మండలం కృష్ణాజిల్లా బ్యూరో ఇంచార్జ్ కంకిపాడు**

కంకిపాడు మండలంలోని రేమా వర్షిప్ లో అవగాహన సదస్సు నిర్వహించారు అనంతరం రేమా వర్షిప్ సభ్యులు బాణాసంచా కాల్చి,ఘన స్వాగతం పలికారు. ఆర్థికంగా ప్రతి ఒక్క మధ్యతరగతి కుటుంబం బల పడేందుకు తమ సంస్థ ఫిన్వేస్కో క్యాపిటల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ డైరెక్టర్ రాకేష్ అలమండ ఒక ప్రకటనలో తెలిపారు.. మహిళలు స్వయం ఉపాధి అవకాశం కల్పిస్తూ, ప్రతి ఒక్క మధ్యతరగతి కుటుంబాలు స్వతహాగా వ్యాపారాలు చేస్తూ,పది మందికి ఉపాధి కల్పించే దిశగా వారికికావాల్సిన ఆర్థిక రుణాలు అప్పటికప్పుడే మంజూరు చేసి వారిని మరింత ప్రోత్సహిస్తాం అని తెలిపారు. రానున్న రోజుల్లో వారి సంస్థ ద్వారా ఆంధ్రా రాష్ట్రంలో మరింత సేవలు విస్మరిస్తాం అని తెలిపారు



ఈ కార్యక్రమంలో రేమా వర్షిప్ నిర్వాహకులు కలపాల నవీన్ కుమార్ , బాలాజీ, సంస్థ ప్రతినిధి సుధీర్ తదితరులు పాల్గొన్నారు ఫిన్వేస్కో క్యాపిటల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ డైరెక్టర్ రాకేష్ అలమండ ప్రసంగం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది

## దర్భగూడెంలో ఘనంగా స్వర్గీయ ఎన్.టి.ఆర్. జయంతి వేడుకలు

### స్వర్గీయ డా.ఎన్.టి.రామారావు కు నివాళులు అర్పించిన టిడిపి గ్రామ ప్రెసిడెంట్ తమ్మన సాంబశివరావు ..డా. ఎన్.టి.ఆర్. కీర్తి అజరామరం..



**జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి**
**ఏలూరు,మే,28:**

పురాణపాత్రల్లో నటించి ప్రజల గుండెల్లో దేవుడిగా ఇప్పటికీ స్వర్గీయ డా. ఎన్.టి.రామారావు ఉన్నరంటే ఆయన ఖ్యాతి అజరామమని దర్భగూడెం తెలుగుదేశం గ్రామప్రెసిడెంట్ తమ్మన సాంబశివరావు కొనియాడారు. జీలుగుమిల్లి మండలం, దర్భగూడెం గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 102 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.డా. ఎన్.టి.ఆర్. విగ్రహానికి తదితరులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, ఏలూరు ఆశ్రమం హాస్పటల్ వైద్య బృందం సహకారంతో ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించారు. యువత,



మహిళలు, వృద్ధులు సహా గ్రామస్థులు శిబిరంలో సఫలంగా రక్తదానం చేశారు.కోర్సా దుర్గారావు ,అక్కిశెట్టి విజయ్ , వనపర్తి శ్రీను, కొప్పుల నాగయ్య, యరమాల రామారావు, గుండుపల్లి సీతయ్య, పంపన అనిల్, కలవల పవన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## తోట వారి వివాహ నిశ్చితార్థం కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు

రాయచోటి జనసముద్రం న్యూస్ మే 28



రాయచోటి పట్టణం ప్రీతం కళ్యాణ మండపం అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం ప్రీతం కళ్యాణ మండపంలో బుధవారం రోజు మాసాపేట రెడ్డివారిపల్లె వాస్తవ్యులు తోట నాగరాజ (SBI) కుమార్తె గాయత్రి – గిద్దలూరు మురళి గార్ల వివాహ నిక్షితార్థం వేడుకలకు రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీసుగవాసి ప్రసాద్ బాబు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.

## మాచర్ల మున్సిపాలిటీ లో జరిగిన యోగాసనాల కార్యక్రమం



జనసముద్రంన్యూస్, మాచర్ల, మే28

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని మున్సిపల్ ఆఫీసులో 28.05.2025 బుధవారం ఉదయం 6 గంటలకు యోగాసనాల కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి. వేణుబాబు, సిబ్బంది మరియు పట్టణ ప్రజలు యోగాసనాలు చేశారు. రామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు మరియు స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ మెట్టుగోవిందరెడ్డి కూడా ఈ యోగాసనాల పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జయంతి ఘన నివాళి ప్రత్యేక అన్నదానం

ముక్కా వారి పల్లి జనసముద్రం న్యూస్ మే 28



ఆంధ్రప్రదేశ్అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం జాతీయ ప్రధాన రహదారి ముక్కా వారి పల్లె తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపం సమీపంలోని జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం వారి అనుబంధం అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదానఆశ్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి మామగారైన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు ప్రముఖ సినీ నటులు కీర్తిశేషులు నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమమునందు ఘన నివాళులు అర్పించి ప్రత్యేక అన్నదానం జరిపించిన జీవనజ్యోతి ఆనంద నిలయం బృందం.

## దశదినకర్మకు హాజరై నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల



యాదాద్రి భువనగిరి జిల్లా (మే.28)జనసముద్రం న్యూస్

బీబీనగర్ మండలంలోని వెంకిర్యాల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు డబ్బికార్ రాజేశ్వర్ మాతృమూర్తి స్వర్గీయ డబ్బికార్ లక్ష్మీబాయి దశదినకర్మకు బీబీనగర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి హాజరై నివాళులర్పించిన భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ అరిగే సుదర్శన్,మాజీ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల అశోక్,మాజీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పంజాల సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ పాలనతోనె సొంతింటి కల నెరవేరుస్తాం

జనసముద్రం న్యూస్ ,(మే.28) పి శ్రీనివాస్:



పేదల సొంతింటి కలను నెరవేరుస్తామని మాజీ సర్పంచ్ గుర్రం కరుణ శ్రీ కేశవులు అన్నారు.

బుధవారంమున్సిపల్పరిధిలోని 1వ వార్డు చంద్రాయన్ పల్లి తాండలో మున్సిపల్ అధ్యక్షుడు వస్పుల మానయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో రాగ్య నాయక్, శ్రీను నాయక్, శ్రీధర్ నాయక్, హర్య నాయక్, గోపాల్ నాయక్, మల్లేష్ నాయక్, రవి నాయక్, రమేష్ నాయక్, హేమ్ల నాయక్,సొమ్లనాయక్, కవిత, గోపి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## చిలుక ప్రవీణ్ పై కేసు నమోదు చేయాలి : ముస్లిం సంఘ నాయకులు.

### - ప్రవక్త మహమ్మద్ పై అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో ఎస్పైకి ఫిర్యాదు.



జనసముద్రం న్యూస్, ఏటూర్ నాగారం,మే 28.

దైవ ప్రవక్త మహమ్మద్ వారిపై అనుచిత మాటలు పలికిన చిలుక ప్రవీణ్ పై కేసు నమోదు చెయ్యాలని ఏటూరునాగారం ముస్లిం సంఘం తరుపున ఎస్ ఐ కి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ముస్లిం సంఘం నాయకులు మాట్లాడుతూ చిలుక ప్రవీణ్ అనే వ్యక్తి మత విద్వేషాలు రెచ్చకొట్టడం మాహనీయ ఇస్లాం ప్రియ ప్రవక్త మహమ్మద్ (సల్లలాహు అలైహి వసల్లం)పై అసత్య ప్రచారం, అసభ్యకరమైన పదజాలాన్ని వినియోగించిన అంశంపై ఫిర్యాదు చేయడం జరిగిందని,చిలుక ప్రవీణ్ అనే వ్యక్తి జూబ్లీహిల్స్ హైదరాబాద్ కు చెందినవాడని, ఇతడు యూ న్యూస్ అనే యుటూబ్ చానల్ నడుపుతూ మత ద్వేషాన్ని రెచ్చగొట్టేల ముస్లిం సమాజాన్ని అవమాన పరచేలా ఇస్లాం చివరి ప్రవక్త మహమ్మద్ (సల్లలాహు అలైహి వసల్లం) గురించి అశాస్త్రీయంగా, అవమానకరంగా మాట్లాడుతున్నాడని, తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని తెలిపారు.ఇతని చర్యలు కేవలం ముస్లింలనే కాకుండా దేశములోని మత సామరస్యాన్ని పూర్తిగా భంగపరచే ప్రమాదంలో వున్నాయని అందుకే ఏటూర్ నాగారం ముస్లిం సంఘం తరఫున చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జామా మసీదు ఇమామ్ హఫీజ్ రెహమాన్ సిరాజ్, అయూబ్, గౌస్, ఖలీల్, రియాజ్ ఖాన్ అజ్మత్, అబ్బు సాహెబ్ ,ఆరిఫ్, ఖాజా ఇమామ్, రిజ్వాన్, అజర్, అబ్రార్, ఇలియాస్, అకీల్. మునీర్. యాఖూబ్ పాషా, పాల్గొన్నారు.

## పిఏసిఎస్ డైరెక్టర్ గణపతిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల

యాదాద్రి భువనగిరి జిల్లా (మే.28)జనసముద్రం న్యూస్



బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామానికి చెందిన బీబీనగర్ పిఏసిఎస్ డైరెక్టర్ చింతల గణపతి గత కొంతకాలం నుండి ఆరోగ్యం క్షీణించి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నందున బుధవారం రోజున భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి,మండల నాయకులతో కలిసి గణపతి ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్,మాజీ సర్పంచ్ అరిగే సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ చిరస్మరణీయం: టీడీపీ నాయకులు ఘనంగా జయంతి వేడుకలు

జనసముద్రం న్యూస్ చిలమత్తూరు ( మే28)





చిలమత్తూర్ మండలంలోని మాజీ సీఎం ఎన్టీఆర్ జయంతిని టీడీపీ కన్వీనర్ రంగారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీర్ విగ్రహంకు పూలమాల వేసి నివాళులర్పించారు..ఎన్టీర్ ఒక పేరు కాదు అంటు ఎన్నో సంక్షేమ పథకాలకు తారకమంత్రం నందమూరి తారకరామారావు.

తెలుగు సినిమా చరిత్రలో ప్రభంజనం సృష్టించి..

రాజకీయాల్లో అడుగుపెట్టి.. ప్రజాహిత పాలనకు నిలువెత్తు రూపంగా నిలిచారు ఎన్టీఆర్. ప్రతి తెలుగువాడి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన ప్రజా నాయకుడు, నటసార్వభౌముడు ఎన్టీఆర్.ఆ పేరే ఓ సంచలనం..

రాజకీయాల్లో ప్రభంజనం.నాటికి నేటికీ ఎప్పటికీ మరుపురాని మరపురాని జ్ఞాపకం నందమూరి తారకరామారావు. నేడు (మే 28) ఆయన జయంతి సందర్భంగా ప్రత్యేక..కృషి ఉంటే మనుషులు ఋషులౌతారు మహాపురుషులౌతారు తరతరాలకి తరగని వెలుగౌతారు ఇలవేలుపులౌతారు' అభియుక్తికి నిలువెత్తునిదర్శనం ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా స్మరించుకుంటూ..నందమూరి తారక రామారావు..

ఈమాటేఓ సంచలనం.. రాజకీయాల్లో ప్రభంజనం.. ప్రతి తెలుగువాడి ఆత్మగౌరవం.ప్రజాహిత పాలనకు నిలువెత్తురూపం..సంక్షేమపథకాలకుతారకమంత్రం.. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తిప్పారెడ్డి, గౌరీ శంకర్ ,మాజీ సర్పంచ్ వి.యన్. గంగప్ప, ఆదినారాయణప్ప,మైనార్టీ నాయకులు,మండలంలోని టిడిపినాయకులుకార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు

## తెలుగు వారి గుండె చప్పుడు ఎన్టీఆర్.ఘనంగా జయంతి వేడుకలు

జనసముద్రం న్యూస్ కుక్కునూరు:మే 28



తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని దశ దిశలు వ్యాపింప చేసిన ధన్యుడు దివంగత ఎన్టీఆర్ అని కుక్కునూరు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులుములిశెట్టి. నాగేశ్వరరావు (నాగు) పేర్కొన్నారు.

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తెలుగు ప్రజల గుండె చప్పుడని అన్నారు.

ఎన్.టి.ఆర్102వజయంతివేడుకలను కుక్కునూరులో తెలుగుదేశంపార్టీ రామాలయం వద్ద ఉన్న పార్టీ దిమ్మదగ్గరనాగుఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్ళి పార్టీదిమ్మ దగ్గర ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా నాగు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచ నలుమూలల చాటి చెప్పిన మహనీయుడన్నారు. తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు దివంగత ముఖ్యమంత్రి నందమూరితారకరామారావుసేవలను కొనియాడారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి కేవలం 9 నెలల కాలంలో అధికారంలోకి తెచ్చిన ఘనత ఎన్.టి.ఆర్ దేనని అన్నారు.

పేద,బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ఆయన ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో కుక్కునూరు ఉపసర్పంచ్ పిచ్చుక రాజు, పిచ్చుక హరిబాబు, నరేంద్ర రాజు,రమణ రాజు,అంగిరేకులబాలాజీ, పాదం రాము, రుద్రరాజు. రమణ రాజు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి సాటి చెప్పిన మహనీయుడు అన్న ఎన్టీఆర్ : యాగంటి మల్లిఖార్జునరావు

జనసముద్రంన్యూస్, మే 28, మాచర్ల:





యుగపురుషుడు,విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగువారిఆరాధ్యదైవం,తెలుగుప్రజలఆత్మగౌరవాన్ని ప్రపంచానికిచాటిచెప్పిన మహనీయుడు, సంక్షేమానికి కొత్త బాట చూపిన సంఘ సంస్కర్త, 'అన్న' నందమూరి తారక రామారావు 102వ జయంతి పురస్కరించుకొని మాచర్ల పట్టణం లో మున్సిపల్ చైర్ పర్సన్ మదర్ సాహెబ్ మరియు మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు ఘనంగా నిర్వహించారు.

ఈసందర్భంగా యాగంటి మల్లిఖార్జునరావు మాట్లాడుతూ.. పేద ప్రజలకు కూడు, గూడు, గుడ్డ అనేమూడుఅవసరాలనుతీర్చడమేతనజీవితాశయంగా భావించిన ధీరోదాత్తుడు అన్న ఎన్టీఆర్. 'సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు' అనే నినాదంతో ప్రజాస్వామ్యానికి కొత్త అర్థం చెప్పిన దార్శనికుడు అన్న నందమూరి తారక రామారావు. అన్నగా ఆడబిడ్డలకు ఆస్తి హక్కు ఇచ్చినా, మండల వ్యవస్థతో పాలనారంగాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లినా, పక్కా ఇళ్ల నిర్మాణంతో పేదలకు అండగా నిలిచినా, కిలో రెండు రూపాయలకే బియ్యాన్ని అందించి పేదల ఆకలి తీర్చినా ఏది చేసినా ఆయన మనసులో ఉన్నది ఒక్కటే "నా తెలుగు జాతి సగౌరవంగా తలెత్తుకు నిలబడాలి" అనేసంకల్పమే.చరిత్రలో స్థానం సంపాదించుకోవడం కాదు చరిత్రనే సృష్టించిన చిరస్మరణీయుడు అన్న నందమూరి తారక రామారావు ని వెల్లడించారు. ఈనాటికీ తెలుగుదేశం ఉజ్వలంగా ప్రకాశిస్తున్నదంటే అది ఆయన ఆశీర్వాదబలమే. ఆ మహనీయుడి సంకల్పాన్నినెరవేర్చేందుకుఅహర్నిశలూకష్టపడుతూనే ఉన్నాం. సమసమాజాన్ని సాధించే దిశగా సాగుతున్నాం. అనితరసాధ్యమైన ఎన్నో పనులు చేసిన అన్న నందమూరి తారక రామారావు ఆశయాలకు అనుకూలంగా మన ప్రియతమ నేత నారా చంద్రబాబునాయుడు కొనసాగించటం మన తెలుగు జాతికి ఎంతో గర్వకారణమని వెల్లడించారు. దొరలు ( పటేల్ పట్వారి వ్యవస్థ) చేతుల్లో నలుగుతున్న వెనుకబడిన వర్గాలకు స్వేచ్ఛ లభించింది అంటే అది కేవలం నందమూరి తారక రామారావు వల్లనే లభించిందని మరొక్కసారి గుర్తు చేశారు. ఎన్టీఆర్ కి ఏ విషయంలోనూ ఎవ్వరూ సాటి కాదని కొనియాడారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటించిన మహానటుడు, తెలుగువారి ఆత్మగౌరవం నాయకుడు నందమూరి తారకరామారావు గారికి "భారతరత్న" బిరుదును ప్రకటించాలని కోరారు. పేదల కోసం 2రూ.లకే కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టిన నేత ఎన్టీఆర్ అని, మహిళలకు తండ్రి ఆస్తిలో సమాన హక్కు కల్పించిన ఘనత ఆయనకే చెందిందని పేర్కొన్నారు. ఇళ్ల పట్టాలను మహిళల పేరుపై ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడమే కాకుండా, పక్కా ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన మహెూన్నత నేతగా ప్రశంసించారు. ఎన్టీఆర్ హయాంలో యువతకు ప్రాధాన్యత, ఉద్యోగాల్లో మహిళలకు రిజర్వేషన్లు, రాజకీయాల్లో 33% రిజర్వేషన్లు కల్పించడం వంటి అంశాలను గుర్తు చేశారు. వృద్ధులకు 35 రూపాయల పెన్షన్ ప్రారంభించి, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం దానిని ?4,000 వరకు పెంచిందని తెలిపారు. ఇది దేశంలో ఎక్కడాలేనివిధంగా ఆంధ్రప్రదేశ్లో అమలవుతోందని పేర్కొన్నారు. అన్న నందమూరి తారక రామారావు మనవడునారా లోకేష్ బాబు యువగళం పాదయాత్ర మొదలుపెట్టి జనగళం, ప్రజాబలం మహిళా బలంతో రాష్ట్రమంతా మూడు వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి తెలుగుదేశం పార్టీని ఒంటి చేత్తో అధికారంలోకి తెచ్చిన ఘనత నారా లోకేష్ బాబు కి చెల్లుతుందని అన్నారు.

మా యువ నాయకుడు నారా లోకేష్ బాబు మరియు మా కూటమి ప్రభుత్వం మీద నమ్మకంతో సంవత్సరం లోనే దాదాపుగా 5 లక్షలకోట్లు విలువచేసే పరిశ్రమలు పెట్టుబడులు పెట్టడానికి మన రాష్ట్రానికి వస్తున్నారంటే అది మా నారా లోకేష్ బాబు గొప్పతనం అని యాగంటి మల్లికార్జున రావు కొనియాడారు.

సూర్య,చంద్రులు ఉన్నంతకాలం ఎన్టీఆర్ కీర్తి చిరస్థాయిగానిలిచిపోతుంది.విశ్వవిఖ్యాతనటసార్వభౌమనందమూరి తారక రామారావు గారు తన అద్భుత నటన, సుపరిపాలనతో దేశ ప్రజల దృష్టిని ఆకర్షించిన మహనీయుడు ఎన్టీఆర్ గారు మాత్రమే అని వెల్లడించారు.

ఆయన స్థాపించిన పార్టీని ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆయన తనయుడు మంత్రి నారా లోకేష్ బాబు సమర్థవంతంగా ముందుకు నడిపిస్తున్నారన్నారు.ప్రతి ఏడాది ఎన్టీఆర్ జయంతి వేళ నిర్వహిస్తున్న మహానాడు వేడుకలు ఈఏడాదికడపలోఎంతోఅట్టహాసంగాజరుగుతున్నాయన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం తెలుగుదేశం పార్టీ శ్రేణులు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ మద్దిగపు వెంకట్రామిరెడ్డి , మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోలూరి నరసింహారావు , బృంగ రమణ, కౌన్సిలర్ నాగుల్ మీరా, బిజెపి నాయకులు కూనిశెట్టి వెంకటేశ్వర్లు , కౌన్సిలర్స్ దస్తగిరి , కోటి రెడ్డి , ఎం శ్రీను ,సంబోజు వేణు,, మాచర్లవాసు , తిక్కా కొండలు, గాజుల అంజి,కొమెర అనంతరాములు, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ పెద్ద బద్రు, మహిళా నాయకురాలు కృష్ణవేణి, భవాని భాయ్మరియుతెలుగుదేశంపార్టీనాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొని నందమూరి తారక రామారావు విగ్రహానికి నివాళులర్పించారు.

## 29 న మాతంగా మహాపీఠ ఆవిర్భావన కార్యక్రమం

### . మాతంగా నందగిరి స్వామీజీ మాతంగ మహాపీఠాధిపతి తో కలిసి ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డిఓ ,డిఎస్పి, ఎంపీపీ లు

లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ మే 28





లక్కిరెడ్డిపల్లె – వేంపల్లి మార్గమధ్యమంలోని దొరుచెరువు వద్ద నూతనంగా ఏర్పాటు కానున్న మాతంగ మహాపీఠ ఆవిర్భావన కార్యక్రమాన్ని మాతంగానందగిరిస్వామీజీమాతంగమహాపీఠాధిపతి, అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మధ్యరేవుల సుదర్శన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ కాలాడి జనార్దన్ రెడ్డితో కలిసి బుధవారం అన్నమయ్య ఆర్డీవో శ్రీనివాసులు, డి.ఎస్.పి కృష్ణమోహన్ లు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి అనగానీ సత్యప్రసాద్, తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, కేంద్ర మంత్రులు మురుగన్, కేంద్ర మాజీ మంత్రి మునియప్ప, ఏపీ రాష్ట్ర మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ తోపాటు పలు రాష్ట్రాలకు చెందిన మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు హాజరుకానున్నట్లు మాతంగ మహాపీఠాధిపతి ధర్మాధికారి ,అన్నమయ్య జిల్లా బిజెబిమాజీఅధ్యక్షులు ఏ . వీ.సుబ్బారెడ్డి పేర్కొన్నారు . ఈ మహా యజ్ఞం కార్యక్రమంలో 108 మంది నూతనజంటలు 108 హెూమము లో పాల్గొనేందుకు వీలుగా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తా ఉన్నారు.

ఈ కార్యక్రమానికి వచ్చే భక్తాదుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడానికి దాతల సహకారంతోఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా పోలీస్ సిబ్బందితో పాటు స్వయంసేవక్ లను వాలంటీర్లుగా ఏర్పాటు చేసుకోవాలని డి.ఎస్.పి, సిఐ వెంకట కొండారెడ్డి లు తెలియజేశారు.

ఈకార్యక్రమంలోఏంకదిరయ్య,విశ్వనాథ వెంకట్రామ రాజు,రామచంద్ర,పద్మేష్,మల్లికార్జున,తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

గురువారం 29,05.2025

# ఘనంగా "హంగర్ ఫ్రీ వరల్డ్" కార్యక్రమం :-ముఖ్యఅతిథిగా హాజరైన తుంగతుర్తి రవి

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మే.28)**
**జనసముద్రం న్యూస్ మేడిపల్లి:**

ప్రతి సంవత్సరం మే 28న ప్రపంచ ఆకలి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మలబార్ గోల్డ్ అండ్డైమండ్స్‌వారు సిఎస్ఆర్ దేగా జరుపుకుంటూ, మేడిపల్లి బ్రాంచ్‌లో "హంగర్ ఫ్రీ వరల్డ్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి హాజరయ్యారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.."

ఒకరి ఆకలిని తీర్చడం అనేది కేవలం అన్నం పెట్టడం మాత్రమే కాదు,అది మనిషిలోని మానవతను చాటించే పని.మలబార్ గ్రూప్ చేపట్టిన 'హంగర్ ఫ్రీ వరల్డ్' కార్యక్రమం సామాజిక న్యాయాన్ని నిలబెట్టే ఒక శ్రేష్ఠమైన ప్రయత్నం.ప్రతి





రోజు60,000 మందికి ఉచిత భోజనం అందించ డమంటే,అదిమనదేశంలోనిఎన్నోపేద కుటుంబాలకి ఆదారంగా నిలుస్తోంది.

ఈసేవా కార్యక్రమం నన్ను ఎంతగానో స్ఫూరి పరిచింది అని,ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మలబార్ గ్రూప్ వారి 2025-26 సంవత్సరానికి గల ప్రతి ష్టాత్మకమైనసిఎస్ఆర్‌ప్రణాళికను ప్రకటించారు.

ఈ ఏడాది 2.20 కోట్ల భోజనాలు అందించాలనే లక్ష్యంతోముందుకుసాగుతున్నామనిసంస్థప్రతినిధులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ మేడిపల్లి వారి సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

# ఉద్యమాలు చేసినవారికి పదవులు

**- జిల్లా కార్యవర్గ సభ్యులుగా భాష బోయిన సంతోష్.**
**- సిపిఐ జిల్లా సమితి సభ్యులుగా ఉట్కూరి ప్రణీత్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నిక..**

**జనసముద్రం న్యూస్ మే 28 ఎల్కతుర్తి మండలం**

ఎల్కతుర్తి మండలం నుండి విద్యార్థి ఉద్యమ నాయకులుగా రాణించి 26, 27 తేదీలలో సిపిఐ హనుమకొండ జిల్లా మహాసభలో భాష బోయిన సంతోష్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుగా, ఉట్కూరి ప్రణీత్ గౌడ్ సిపిఐ జిల్లా సమితి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం అభినందనీయం. గత కొన్ని సంవత్సరాలుగా ఎల్కతుర్తి మండలం నుండి విద్యార్థి ఉద్యమంలో ప్రయాణం మొదలుపెట్టి అనేక రకాల ఉద్యమాలు, పాఠశాల సమస్యలపై, హాస్టల్ సమస్యలపై స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదలపై ఎన్నో రకాల ఉద్యమాలు చేసి ఎన్నో కేసులు మీద వేసుకొని చివరికి జైలు జీవితం గడిపి పేద బడుగు






బలహీన వర్గాల విద్యార్థుల కోసం ఎనలేని కృషి చేస్తూ జిల్లా స్థాయిలో విద్యార్థి ఉద్యమంలో గుర్తింపు తెచ్చుకున్న ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామం ముద్దుబిడ్డ ప్రస్తుతం ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న కామ్రేడ్ భాష బోయిన సంతోష్ సిపిఐ హనుమకొండ జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనందున అదేవిధంగా ఎల్కతుర్తి మండలం గోపాల్ పూర్ ముద్దుబిడ్డ ప్రస్తుతం ఏఐ ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఉట్కూరు ప్రణీత్ గౌడ్ సిపిఐ హనుమకొండజిల్లా సమితి సభ్యునిగా ఎన్నికైనందున ఇది మన ఎల్కతుర్తి మండలానికి గర్వకారణం అని వారు మరింత విద్యార్థి ఉద్యమంలో సిపిఐ పార్టీలో అంచలంచలుగా ఎదిగి పేద బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎనలేని పోరాటాలు నిర్వహించాలని కోరుకుంటూ వారికి హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

# హైదరాబాద్ యూత్ అసెంబ్లీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి హాజరైన తుంగతుర్తి రవి

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా**
**(మే.28) జనసముద్రం న్యూస్**

కచవాని సింగారం గ్రామపంచాయతీలో రక్తదాన శిబిరం మరియు అవయవదాన శిబిరం ఘనంగా నిర్వహించబడింది.ఈ శిబిరం రెడ్ క్రాస్ సంస్థ సహకారంతో,హైదరాబాద్ యూత్ అసెంబ్లీ ఆధ్వర్యంలో యువతలో సేవా స్ఫూర్తిని పెంపొందించడం కోసం నిర్వహించబడింది.

ఈ కార్యక్రమానికి అతిథులుగా పీర్జాడిగూడ అధ్యక్షులు తుంగతుర్తి రవి హాజరై,తమ ప్రేరణతో కార్యక్రమానికి మరింత గొప్పతనాన్ని చేకూర్చారు.

తుంగతుర్తి రవి మాట్లాడుతూ...

"సమాజానికి మనం ఇచ్చే ఉత్తమమైన కానుక రక్తదానంమరియుఅవయవదానం.ఇవి కొత్త జీవాన్ని ప్రసాదించగలశక్తివంతమైనచర్యలు.

మన సన్నిహితులు గానీ,తెలియని వారు గానీ ఓ ప్రమాదంలో ప్రాణాలతో పోరాడుతున్నప్పుడు మన ఇచ్చిన రక్తం లేదా అవయవం వారి జీవితాన్ని నిలుపుతుంది.ఇది కేవలం దానం కాదు,ఇది ఓ జీవితంపునరుత్థానం.యువతలోసేవాస్ఫూర్తినినింపడ మే ఈ కార్యక్రమాల ఉద్దేశ్యం.మీరు అందరూ





స్వచ్ఛందంగా ముందుకు రావడం చూస్తే గర్వంగా ఉంది.మన గ్రామం ఇలా మానవతా విలువలకు మారుపేరు కావాలి.రెడ్ క్రాస్ సంస్థతో కలిసి ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు నిర్వహించే బాధ్యత మనందరిదీ.ఒకరికి చేసిన సహాయం వందల మందికిమార్గదర్శకంగా మారుతుంది.

ఈ సందర్భంగా ఆయన రెడ్ క్రాస్ బృందానికి, హైదరాబాద్ యూత్ అసెంబ్లీ ఆర్గనైజేషన్ కు, గ్రామపంచాయతీకి,గ్రామయువతకుహృదయపూర్వ క ధన్యవాదాలు తెలిపారు.

రక్తదానం అనేది ప్రాణదానమే అన్న నినాదంతో యువతీయువకులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తాన్ని దానం చేయడం గర్వకారణంగా నిలిచింది.

అలాగే అవయవ దానంపై ప్రజల్లో అవగాహన పెంచే విధంగా అధికారులు,వైద్య సిబ్బంది ప్రసంగించి ప్రజలకు వివరించారు.

ఈ కార్యక్రమం గ్రామస్థులు మరియు యువత నుండి విశేష స్పందన పొందింది.రెడ్ క్రాస్ బృందం,హైదరాబాద్ యూత్ అసెంబ్లీ ఆర్గనైజేషన్ సభ్యులు, గ్రామపంచాయతీ సభ్యులు,మరియు స్వచ్ఛంద సంస్థల సభ్యులు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# విలేకరులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి : టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కర్ర అనిల్ రెడ్డి.

**జనసముద్రం న్యూస్, పినపాక, మే 28.**

షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతాల్లో ఎన్నో దశాబ్దాలుగా ప్రభుత్వానికి,ప్రజలకుమధ్యవారధులుగాసేవలంది స్తూ ప్రజల సమస్యలను వెలికి తీసే విలేకరుల పరిస్థితి దయనీయంగా మారిందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కర్ర అనిల్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం పినపాక మండలం, బయ్యారం క్రాస్ రోడ్‌లో జరిగిన టిడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్నిఆయనఘనంగాప్రారంభించారు.

ఈ సందర్భంగా అనిల్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమై ఉంటారు. అయినప్పటికీ వారికి కనీస అవసరాలు,



ఉనికికి అవసరమైన సౌకర్యాల్లేవు. ముఖ్యంగా షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేస్తున్న అర్హులైన విలేకరులకుఇళ్లస్థలాలను ప్రభుత్వం కేటాయించాలి. వీరిజీవన భద్రత కోసం యూనియన్ పోరాడుతుంది అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వివిధ పత్రికలకు చెందిన విలేకరులకు సభ్యత్వ ధ్రువపత్రాలు అందజేశారు. ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు పూదోట సూరిబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు చిర్రా శ్రీనివాస్ , రాష్ట్ర కమిటీ సభ్యులు డి. రవికుమార్, జిల్లా సహాయ కార్యదర్శి శీరపు సాయిసంపత్ రెడ్డి, జిల్లా ఈసీ మెంబర్ పుష్ప గిరి, టిడబ్ల్యూజేఎఫ్ సీనియర్ నాయకులు తూనాటి నరసింహారావు,వెంకటరమణ,గుండునరసింహమూ ర్తి, సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు కొంపెల్లిసంతోష్,కార్యదర్శిరాజశేఖర్,నాగేశ్వరరావు, దిలీప్‌కుమార్,దొడ్డ శ్రీనివాస్,గుమాస్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ కార్యాలయం పురపాలక సంఘం కార్యాలయంగా సేవలు

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా**
**(మే.28) జనసముద్రం న్యూస్**

ఘట్కేసర్ మండల పరిషత్ కార్యాలయం బుధవారం రోజునుండిఘట్కేసర్‌పురపాలకసంఘంకార్యాలయం గా సేవలు అందుబాటులోకి రానున్నందున మున్సిపల్ ప్రజలు ఆర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఘట్కేసర్ మండల పరిధిలోని గ్రామాలన్నీ పురపాలక సంఘంలో విలీనం అయినందున మండలపరిషత్ కార్యాలయాన్ని ఎత్తివేసి ఉద్యోగులు, సిబ్బందిని వివిధ శాఖలకు బదిలీ చేశారు.దీంతో మండల పరిషత్ భవనం కాళీ ఏర్పడింది.ఆ భవనాన్ని మున్సిపల్ శాఖ గతంలోనే స్వాధీనం చేసుకున్నది.ప్రస్తుత మున్సిపల్ కార్యాలయం పట్టణ నడిబొడ్డున ఉన్నందున మున్సిపల్ పరిధిలోని గ్రామాల ప్రజలకు అసౌకర్యంగా ఏర్పడింది.దీంతో




ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిగణలోకి తీసుకున్న ఘట్కేసర్ మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ భాస్కర్ రెడ్డి ఖాళీగా ఉన్న మండల పరిషత్ భవనాన్ని మున్సిపల్ కార్యాలయంగా మార్చారు. కార్యాలయంలో ఆయా శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బందికి గదులు కేటాయించారు.పౌర సేవలతో పాటు ప్రజలకు సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేశారు.బుధవారం నుంచి ప్రజలకు ఈ కార్యాలయం నుంచే సేవలు అందించనున్నట్లు ఆయన తెలిపారు.నూతన మున్సిపల్ కార్యాలయ భవనానికి రంగులు వేసి ముస్తాబు చేశారు.పట్టణ ప్రజలతో పాటు,విలీన గ్రామపంచాయతీల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జ్ కమిషనర్ భాస్కర్ రెడ్డి కోరారు.

# స్వర్గీయ నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా పూలమాలవేసి నివాళులు అర్పించారు ఎమ్మెల్యే

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మే 28**

కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు . కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు వసంత నగర్ లోని ఎన్‌టిఆర్ విగ్రహానికిపూలమాలలువేసినివాళలర్పించారు..

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయనతో ఉన్న అనుబంధము గుర్తు చేసుకున్నారు.

తెలుగు వారి ఖ్యాతిని విశ్వ వ్యాప్తం చేసిన గొప్ప మహానుభావుడు అని రాజకీయంగా ఎన్ టి ఆర్ విప్లవాత్మకమార్పులు తీసుకు వచ్చారని. 2 రూపాయలకి కిలో బియ్యం పథకం అమలు చేసి నిరుపేదల పాలిట దేవుడు అయ్యారని... క్రమశిక్షణకు మారుపేరు ఎన్టీఆర్ అనీ ఆయన చూపిన మార్గం లోనే మేము ఇప్పటికీ



నడుచుకుంటున్నాం అని అన్నారు.

కార్యక్రమంలో నాయకులు సాయి బాబు చౌదరి, శ్యామలరాజు.కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ నాగేశ్వర రావు. ఎన్టీఆర్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**జనసముద్రం న్యూస్, పినపాక, మే 28.**

విశ్వవిఖ్యాత నందమూరి తారకరామారావు 102వ జయంతి వేడుకలను పినపాక మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా పినపాక మండలం,జానంపేట గ్రామంలో ఆయన విగ్రహం వద్ద జయంతిని సందడిగా జరుపుకున్నారు. అనంతరం టిడిపి మండల మాజీ కార్యదర్శి ధర్మరాజుల శంకర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ ఇప్పటికీ కోట్లమంది హృదయాల్లో సజీవంగా ఉన్నారన్నారు. రాజకీయ నాయకుడుగా,పేదల పెన్నిధిగా నిలిచారని అనేక సంక్షేమ పథకాలతో చిరస్థాయిగా నిలిచిపోయారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పుత్తూరు శ్రీనివాస్, సీనియర్ సిటిజన్ వెంకన్న చౌదరి, ప్రతాపరెడ్డి, దశరథం ,శ్రీరామ్, శ్రీకాంత్ , గ్రామ పెద్దలు రామారావు , అభిమానులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమ సంఘం బీసీ వెల్ఫేర్ సమావేశం.



**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా బిబి:**

తెలంగాణ సంచార జాతుల మహిళా సంక్షేమ సంఘం మరియు జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ గారి సంయుక్త ఆధ్వర్యంలో భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామంలో సీఈవో అలోక్ కుమార్ గారి ఆదేశాలలో 'పెద్దమ్మల వాండ్ల కుల ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసినాము.

ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ యాదయ్య గారు మాట్లాడుతూ సంచార జాతులకు ప్రత్యేకంగా లోన్లు ఇవ్వడం, పిల్లలకు హాస్టల్స్ లో సీట్లు ఇస్తున్నాము అని తెలియజేశారు. సంచార జాతుల అధ్యక్షులు నరేందర్ మాట్లాడుతూ సంచార జాతులలో అత్యంత వెనుకబడిన జాతి పెద్దమ్మల వాండ్లు అని కాబట్టి ఎంబిసి కార్పొరేషన్ నుండి ఉచితంగా 10 లక్షల రుణమును ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ సంచార జాతుల మహిళా అధ్యక్షురాలు కోట అనిత మాట్లాడుతూ పెద్దమ్ముల కుల ప్రజలను కులం పేరుతో దూషిస్తున్నారు, మా కులాన్ని ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తే కోర్టుల్లో కేసులు వేసి మా హక్కులను మేము సాధించుకుంటాము అని తెలియజేశారు.

ఇట్టి కార్యక్రమంలో మంగమ్మ, నాగేశ్వరరావు, కే వెంకటేష్, కే గోవర్ధన్, గంగాధర్, కోట నరసింహ, రూపేష్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు జిల్లాలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పర్యటన

**జనసముద్రం న్యూస్, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి :**

పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి జిల్లాలో గురువారం పర్యటించనున్నారు. జిల్లా ఇన్ చార్జ్ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తో కలిసి ఖమ్మం కలెక్టరేట్ లో ఉదయం 10 గంటలకు సమీక్షకు హాజరవుతారు. ధాన్యం కొనుగోళ్లు, వర్షాకాల సాగు సన్నద్ధత చర్యలు, ఇందిరమ్మ ఇళ్లు, భూభారతి చట్టం అమలుపై ఉన్నతాధికారులతో మధ్యాహ్నం రెండు గంటల వరకు సమీక్షిస్తారు. ఈ మేరకు ఖమ్మంలోని ఎంపీ క్యాంపు కార్యాలయం నుంచి బుధవారం ఓ ప్రకటన వెలువడింది.







# మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మే.28)జనసముద్రం న్యూస్**

ఘట్కేసర్ ఐఐటీఎం డిగ్రీ కాలేజీ ఆధ్వర్యంలో బుధవారం రోజున నిర్వహించిన నిర్మాణ్ ఆర్గనైజషన్ సహకారంతో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించిందని కళాశాల యాజమాన్యం తెలిపారు.మేళాలో 5 కి పైగా ప్రముఖ పార్మా & నాన్ ఐటి & బ్యాంకింగ్ & ఇతర పరిశ్రమలు పాల్గొంటున్నాయి.జాబ్ మేళా కి 100 మందికి పైగా హాజరయ్యారని 40 మంది వరకు జాబు కంపల్సరీ అయింద ని తెలిపారు.(ఎస్ ఎస్ సి,ఇంటర్మీడియట్,డిగ్రీ & పీజీ )18 నుండి 28 ఏళ్ల వయసు కలిగిన యువతి,యువకులు జాబ్ మేళా లో పాల్గొన్నారు అని ఐఐటిఎం డిగ్రీ కాలేజ్ ఘట్కేసర్ కళాశాల డైరెక్టర్లు పద్మా రెడ్డి,బాబుల్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ కంపెనీల మేనేజింగ్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# సిబిల్ స్కోర్ అపోహలను నమ్మవద్దు : కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం.

**జనసముద్రం న్యూస్,పినపాక, మే 28.**

రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల ఎంపికకు సిబిల్ స్కోర్‌తో సంబంధం లేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారని అయినా కావాలని ప్రతిపక్ష నాయకులు రాద్ధాంతం చేస్తున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం మండిపడ్డారు. బుధవారం ఆయన పినపాక మండల కేంద్రంలోగల కాంగ్రెస్ కార్యాలయంలో మాట్లాడారు. నిరుద్యోగులకు వరంగా రూపొందించిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2 నుంచి అమలు చేస్తామని, లబ్ధిదారుల ఎంపికలో సిబిల్ స్కోర్ చూస్తారని ప్రతిపక్ష నాయకులు కొన్ని సామాజిక మాధ్యమాల ద్వారా దుష్ప్రచారం జరుగుతోందన్నారు. ఈ ప్రచారాలను నిరుద్యోగులు నమ్మవద్దని లబ్ధిదారుల ఎంపికకు సిబిల్ స్కోర్, ట్రాక్ రికార్డు, రికవరీ లాంటి అంశాలను పరిగణనలోకి తీసుకోరని ప్రభుత్వ స్పష్టం చేసిందని తెలిపారు.పార్టీలకు అతీతంగా కాంగ్రెస్ పార్టీలోనే సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల నాయకులు పాల్గొన్నారు.



# పాల్వంచలో మంత్రి సీతక్కకు ఘన స్వాగతం పలికిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల,కాంగ్రెస్ నాయకులు

**జనసముద్రం న్యూస్,
ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి:**

కొత్తగూడెంనియోజకవర్గంలో రెండు రోజుల పర్యటనకు వచ్చినరాష్ట్రపంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి శాఖ,మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కు పాల్వంచలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్మాజీచైర్మన్కొత్వాలశ్రీనివాసరావు , నాయకత్వంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు.

బుధవారంజిల్లాకలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశానికి వచ్చినప్పుడు కొత్వాల,మంత్రి సీతక్కను శాలువా,బొకేలతో సత్కరించారు.

ఈ సందర్భంగా జిల్లాకు చెందిన శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, మాలోతు రాందాస్ నాయక్, కోరం కనకయ్య, జారే ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, మట్ట రాగమయి, భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్వి పాటిల్, ఎస్పీరోహిత్‌రాజు,లనుకొత్వాల, మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, వాసుమల్ల సుందర్రావు, కాపర్తి వెంకటాచారి, మాలోత్ కోటి



నాయక్, ఎర్రంశెట్టి మధుసూదన్ రావు, శ్రీలత రెడ్డి, అరుణ రెడ్డి, లింగయ్య నాయక్, అలెక్స్, ఎర్రం శెట్టి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భీమారం శాఖ ఆద్వర్యంలో సైబర్ నేరాల పై అవగాహన

**జనసముద్రం న్యూస్, భీమారం మే 28:**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - భీమారం శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాల ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజునభీమారం,బూరుగుపల్లి, ఆరెపల్లి గ్రామాలలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆద్వర్యంలో కళాజాత బృందం ఆట పాట ద్వారా ప్రజలకు సైబర్ నేరాల పై అవగాహన కల్పించారు , ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భీమారం బ్రాంచ్ మేనెజర్ జి.సుబ్బా రెడ్డి మాట్లాడుతూ

సాంకేతిక ప్రగతికి అనుగుణంగా సైబర్ నేరాలు కూడా రోజురోజుకూ విపరీతంగా పెరుగుతున్నాయి అనీ, ప్రజల నమ్మకాన్ని దుర్వినియోగం చేస్తూ



మోసగాళ్లు కొత్త కొత్త పద్ధతుల్లో దాడి చేస్తున్నారని, తక్కువ పెట్టుబడి, అధిక లాభాల పేరుతో ఫేక్ లింకులు పంపుతూ ఫోన్ క్లిక్‌తోనే ఖాతాల్ని ఖాళీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు తెలిపారు .

సోషల్ మీడియాలో ఆకర్షణీయమైన డిస్కౌంట్లు, ఆఫర్ల పేరుతో వచ్చే లింకులను బదులిచ్చే ముందు ఒక్కసారైనా ఆలోచించాలని తెలిపారు. మీ ఆసక్తి, అవసరాలేమోసగాళ్లకుఅవకాశంగామారుతున్నాయి. ఇలాంటి లింకులపై క్లిక్ చేయవద్దని మోసాల బారి నుంచిమీకుమీరేకాపాడుకోవాలిఅని పిలుపునిచ్చారు, బ్యాంకు ఖాతా వివరాలు, డెబిట్ ,క్రెడిట్ కార్డు, ఇంటర్ నెట్ బ్యాంకింగ్ వ్యక్తిగత వివరాలు ఎవరికి తెలియజేయరాదని , ఆన్ లైన్ గేమ్స్ , ఆన్ లైన్ ట్రేడింగ్ పట్ల జాగ్రత్త వహించాలి అనీ, సైబర్ మోసాలపై 1930 నెంబర్ కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు.

# స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారి 102వ జయంతి సందర్భంగా పూలమాలవేసి నివాళులు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మే 28**

కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలో తెలుగుజాతి ఇలవేలుపు, మరణం లేని జననం,తెలుగుజాతి కీర్తి మకుటం, తెలుగునేల ముద్దుబిడ్డ, తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక, విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ, నటరత్న, పద్మ శ్రీ, గౌరవ మాజీ ముఖ్యమంత్రి వర్యులు , స్వర్గీయ డాక్టర్ శ్రీ నందమూరి తారక రామారావు గారి 102వ జయంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ లో పద్మ శ్రీ, స్వర్గీయ డాక్టర్ శ్రలాల్ నందమూరి తారక రామారావు విగ్రహానికి కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్ రాగం నాగేందర్ యాదవ్, నార్నె శ్రీనివాస రావు తో కలిసి పూలమాల వేసి ఘన నివాళ్ళుర్పించిన చైర్మన్ ఆరెకపూడి గాంధీ పి ఏ సి చైర్మన్ గాంధీ గారు మాట్లాడుతూ

తెలుగువారి గుండెల్లో చెరగని ముద్ర చిరస్థాయిగా వేసుకున్న నాయకుడు, సూర్య చంద్రులు ఉన్నంత వరకు ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించిన మాహానుభావుడు , విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ, నటరత్న, పద్మ శ్రీ స్వర్గీయ డా. నందమూరి తారక రామారావు గారు ,ఎన్టీఆర్ 102వ జయంతి ని పురస్కరించుకుని జయంతి వేడుకలు నిర్వహించుకోవడంచాలా సంతోషకరమైన విషయం అని, సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే



నినాదంతో, విశ్వ విఖ్యాత నట సార్వాభౌమునిగా యావత్ ప్రపంచానికి ఆయన ఒక కళాప్రవీనుడిగా, కుల,మత బేధం లేకుండా అందరి అభివృద్ధి కోసం కృషిచేసినసాక్షాత్ భగవత్ స్వరూపుడుగా అందరివాడు అయినటువంటి మన అన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు కీ.శే. నందమూరి తారకా రామారావు కి జన్మదినం శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని, పి ఏ సి చైర్మన్ గాంధీ గారు తెలియజేసారు .

అదేవిదంగా ఎంతో మందికి ఆయన స్ఫూర్తి ప్రదాత అని పి ఎ సి చైర్మన్ గాంధీ కొనియాడారు. రాజకీయాలకు నూతన నిర్వచనం ఇచ్చి కోట్లాది జీవితాలలో వెలుగు నింపిన మహనీయుడు, పార్టీ స్థాపించి 9 నెలల్లోనే అధికారం కైవసం చేసుకొని సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నానుడి నిజం చేస్తూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయం గా ముందుకు వెళ్లారని బడుగు బలహీన వర్గాలకు, యువత కు రాజకీయ అవకశాలు కలిపించికొత్తఅధ్యాయం ఎన్టీఆర్ గారుసృష్టించారని ,మరణం లేని జననం.

తెలుగువాడి కీర్తిని నలుదిశలా ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన యుగపురుషుడు ఎన్టీఆర్ గారు అని,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి , అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న మహానుభావుడు అని ,పేదవాడు బ్రతకడానికి కనీస అవసరాలైన తిండి, గూడు, బట్ట అని నమ్మి వాటిని కల్పించి వారి జీవితాలలో వెలుగు నింపారని, అభివృద్ధి ,సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన అందించిన పరిపాలన దక్షకుడు అని, పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేశారాని, ఆస్తి హక్కు కలిపించారని, మహిళలకు రిజర్వేషన్ ,మహిళ సాధికారికథకు విశేష కృషి చేసిన మహాను బావుడు ఎన్టీఆర్ అన్న పి ఎ సి చైర్మన్ గాంధీ కొనియాడారు.

ఈ కార్యక్రమంలో నాయకులు, అభిమానులు, శ్రేయాబిలాషులు,ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# ప్రధానమంత్రి ఫజీల్ భీమాను రాష్ట్రంలో అమలు చేయాలి

**ఖానాపూర్ నియోజకవర్గం, జనసముద్రం న్యూస్ మే 28,**



వానాకాలం సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో ఈ సీజన్ నుంచి ప్రధానమంత్రి ఫసల్ భీమాను రాష్ట్రంలో అమలు చేయాలి. నకిలీ విత్తనాలను అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవడంతో పాటు నాణ్యమైన విత్తనాలు మండల స్థాయిలో అందుబాటులో ఉంచాలి. రైతు భరోసా ఎకరానికి రూ.15 వేలు ఇవ్వాలి. రూ.2 లక్షల రుణమాఫీ చేయాలి. రాష్ట్ర వ్యాప్తంగా పైసలు పండించిన ధాన్యం అకాల వర్షానికి తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేస్తూ తెలంగాణ బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి నేతృత్వంలో బుధవారం వ్యవసాయ కమిషనరేట్‌లో డైరెక్టర్ గోపి ఐఏఎస్ కు మెమొరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ ప్రిన్సిపల్ అవార్డును సీఎం చేతుల మీదగా అందుకున్న కల్లూరు ఇన్చార్జి ప్రిన్సిపల్ పి కనకదుర్గ



**జనసముద్రం న్యూస్,ఉమ్మడి ఖమ్మంజిల్లా ప్రతినిధి:**

2024-2025 విద్యా సంవత్సరానికి గానూ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాలలలోని పదవ తరగతి,ఇంటర్ సెకండియర్ లలో 100% ఫలితాలు సాధించిన పాఠశాల కళాశాలలకు మే 28 తారీకు నాడు హైద్రాబాద్ లోని బాబు జగద్ జీవనరావు భవన్లో సి యమ్ రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎంబట్టి,చేతులమీదుగా బెస్ట్ ప్రిన్సిపల్అవార్డు ప్రధానోత్సవం జరిగింది.

ఈ నేపథ్యంలో పాఠశాలల అభివృద్ధికి ఐదు లక్షల రూపాయలను బహుమతిగా ప్రకటించారు.

తెలంగాణలో మొత్తం 238 స్కూళ్లకు,14 స్కూలు మాత్రమే ఈ ఫలితాలను సాధించి అవార్డును అందుకున్నారు. 4వ జోన్లో( ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్ రూరల్, వరంగల్ అర్బన్ జిల్లాలలో) కేవలం " తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల కల్లూరు" మాత్రమే ఈ అవార్డును కైవసం చేసుకుంది. వంద శాతం ఫలితాలు సాధించినందుకు జోనల్ ఆఫీసర్ స్వరూప, ఇన్చార్జి ప్రిన్సిపల్ కనకదుర్గ కి పాఠశాల సిబ్బందికి, విద్యార్థినిలకు అభినందనలు తెలియజేశారు. పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ పి. కనకదుర్గ మేడం వంద శాతం ఫలితాలు సాధించడానికి అన్ని విధాల సహకరించిన గురుకుల విద్యాలయాలసంస్థ కార్యదర్శి అలుగు వర్షిని,కి జోనల్ ఆఫీసర్ స్వరూప,కి డి సి ఓ రాజ్యలక్ష్మి,కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఫలితాలు సాధించడానికి ఈ అవార్డును కైవసం చేసుకోవడానికి సహకరించిన ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర బృందానికి విద్యార్థినులందరికీ ఈ సందర్భంగా కల్లూరు ఇన్చార్జి ప్రిన్సిపాల్ కనకదుర్గ, అభినందనలు తెలియజేశారు.

# పిడుగుపాటుకు గురై రెండు గేదెలు మృతి

**జనసముద్రం న్యూస్ జైపూర్ మే 28:**

జైపూర్ మండలంలోని షెట్పల్లి గ్రామానికి చెందిన తుంగపిండిరాజేష్‌కుచెందినరెండుగేదెలు పిడుగుపాటుకు గురై మృతి చెందాయి, బాధితుడు తుంగపిండి రాజేష్ మాట్లాడుతూ గేదెలపైనే ఆధారపడి జీవిస్తున్నట్టు ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నాడు





# కొత్వాల దంపతులకు వివాహ దినోత్సవ శుభాకాంక్షలు



**జనసముద్రంన్యూస్, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి:**

రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ మాజీ డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి విమలాదేవి దంపతుల వివాహ దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. బుధవారం పాత పాల్వంచలోని కొత్వాల, స్వగృహంలో నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కొత్వాల దంపతులచేత కేక్ కట్చేయించి,శాలువా,బొకేలతో సత్కరించారు, వారికి వివాహ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు బద్ది కిషోర్, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, మాలోత్ కోటి నాయక్ ,చాంద్ పాషా, పాబోలు నాగేశ్వరరావు, పాకలపాటి రోశయ్య చౌదరి, మస్నా శ్రీను, గుర్రం లక్ష్మయ్య, సాంబయ్య, వాసుమల్ల సుందర్రావు, కాపర్తి వెంకటాచారి, ఎర్రంశెట్టి మధుసూదన్ రావు, శ్రీలత రెడ్డి, అరుణ రెడ్డి, లింగయ్య నాయక్, అలెక్స్, ఎర్రం శెట్టి నరసింహారావు, ఉండేటి దానియేలు, తేజావత్ రమేష్, చారి, తదితరులు పాల్గొన్నారు.

# జూన్ ఆరవ తేదీ నుండి బడిబాట

**జనసముద్రం న్యూస్, జైపూర్ మే 28:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025-2026 సంవత్సరానికి సంబంధించిన బడిబాట షెడ్యూల్ ను విడుదల చేసినట్టు భీమారం మండల విద్యాధికారి గోపాల్ రావు తెలిపారు, మండల విద్యాధికారి గోపాల్ రావు మాట్లాడుతూ జూన్ ఆరవ తేదీన గ్రామసభ నిర్వహించాలని, ఏడవ తేదీన గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి బడి ఏడు పిల్లలను గుర్తించాలని, 8వ తేదీ నుండి పదవ తేదీ వరకు కరపత్రాలతో ఇంటింటి ప్రచారం నిర్వహించాలని అంగన్వాడీ కేంద్రాల సందర్శన డ్రాప్ అవుట్ పిల్లలను గుర్తించి బడిలో చేర్పించడం తోపాటు ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలను గుర్తించి అందుబాటులో ఉన్న భవిత కేంద్రాల్లో చేర్పించాలని, 11వ తేదీన ఈనెల ఆరవ తేదీ నుంచి పదవ తేదీ వరకు నిర్వహించిన కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించాలని, 12వ తేదీన అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులను ప్రజా ప్రతినిధులతో ప్రారంభించాలని, 12వ తేదీన పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు యూనిఫాములను అందజేయాలని, 13వ తేదీన సామూహిక అక్షరాభ్యాసం బాలల సభ నిర్వహించాలని, 16వ తేదీన ఎఫ్ ఎల్ ఎన్, ఎల్ఐపి దినోత్సవం నిర్వహించాలని, 17వ తేదీన విలీన విద్య, బాలిక విద్య దినోత్సవం నిర్వహించాలని, 18వ తేదీన పాఠశాల తరగతి గదుల డిజిటలీకరణపై అవగాహన కల్పించాలని మొక్కల పెంపకంపై విద్యార్థులకు ప్రాధాన్యత కల్పించాలని 19వ తేదీన బడిబాట ముగింపు సందర్భంగా విద్యార్థులకు క్రీడా పోటీలు గ్రహించాలని భీమారం మండలంలోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు తెలియజేశారు

# జైపూర్ మండలంలో భూభారతి రెవెన్యూ సదస్సులు

**జనసముద్రం న్యూస్ జైపూర్ మే 28:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ మూడవ తేదీ నుండి 20వ తేదీ వరకు జైపూర్ మండలం లో భూభారతి చట్టం 2025 అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్టు జైపూర్ తహసిల్దార్ వనజ రెడ్డి తెలిపారు, జైపూర్ తహసిల్దార్ వనజ రెడ్డి మాట్లాడుతూ జైపూర్ మండలంలో రెండు బృందాల చేత రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు, మండలంలో ని భూ సమస్యలు ఉన్న రైతులు,ప్రజలురెవెన్యూసదస్సులో దరఖాస్తు తీసుకోవాలని అన్నారు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## చింతపండు దొంగలను,సహకరించిన వారిపై చర్యలు తీసుకోవాలి

యాదాద్రి భువనగిరి జిల్లా
(మే.28) జనసముద్రం న్యూస్

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కొండపైన దేవస్థానం ప్రసాద విక్రయశాలలోని గోదాం నుండి పది బస్తాల చింతపండు దొంగతనం చేస్తూ పట్టుబడిన సురక్ష ఉద్యోగులు పైన పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని బిఆర్ఎస్ పార్టీ పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి డిమాండ్ చేశారు.

ఈ దొంగతనానికి సహకరించిన ఉద్యోగస్తుల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.లేని యెడల దేవస్థాన ఈవో ఆఫీస్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఇప్పుడు యాదగిరి దేవస్థానంలో లేని దొంగతనాలు ఇప్పుడు కొత్తగా జరుగుతున్నాయని,దీనికి సహకరించిన దేవస్థానం ఉద్యోగులను సస్పెండ్ చేయాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం, దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉన్నతాధికారులతో



చింతపండుతో పాటు ఇంకా ఇతర అంశాలపై విచారణ చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో దేవపూజ అశోక్,ఆరె శ్రీధర్,ముక్కెర్ల సతీష్ యాదవ్,కోన్యాల నరసింహారెడ్డి, దండబోయిన వీరేశం,శారాజీ రాజేష్ యాదవ్ పాల్గొనడం జరిగింది.

## సాయి సన్నిధిలో కొనసాగుతున్న 18వ వార్షికోత్సవాలు

**పాల్గొన్న దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ మరియు రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి**





మే 28 (జనసముద్రంన్యూస్ చింతపల్లి) :

చింతపల్లి మండల కేంద్రంలోని షిరిడీసాయి సన్నిధిలో 18 వ వార్షికోత్సవ వేడుకలో భాగంగా 2 వ రోజు గవ్వంత పూజలు వాస్తు పూజ వాస్తు హెూమం, లక్ష్మీ కుబేర సహితం సుదర్శనహవనములు హెూమం నీరాజనం మంత్రపుష్పములు అభిషేకం, కార్యక్రమాలను నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకల్లో దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రవీంద్ర కుమార్ మాట్లాడుతూ..... దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని అన్నారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని అని అన్నారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ని సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సిబ్బంది మరియు వేద పండితులు విచ్చేసిన భక్తులు పాల్గొన్నారు.

## సిఓఇ పూర్వ విద్యార్థులకు వృత్తి నైపుణ్య శిక్షణ దరఖాస్తుకు చివరితేది ఈనెల 31 ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి

కరీంనగర్(జనసముద్రం న్యూస్)

అల్గునూర్సిఓఇ సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాలల్లో చదువుకొని ఇప్పటి వరకు ఎలాంటి ఉద్యోగం రానివారు ఉంటే వారికి ప్రత్యేకంగా వృత్తి నైపుణ్య శిక్షణ ఇవ్వడం ద్వారాఉపాధిపొందేలాచేయాలన్నదేప్రభుత్వ లక్ష్యమన్నారు. అందుకోసం ప్రభుత్వ చొరవతో ఉన్నతి ఫౌండేషన్ ముందుకొచ్చి పూర్వ విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తోందని ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి గుర్తు తెలిపారు. 19 నుంచి 25 ఏళ్ల మధ్య వయస్సు కలిగిన గురుకుల పూర్వ విద్యార్థులకు అర్హులు వారికోసం రాష్ట్ర ప్రభుత్వం గురుకుల సొసైటీ ఆధ్వర్యంలో వృత్తి నైపుణ్య శిక్షణ ఇస్తున్నామని అన్నారు. ఆసక్తి కలిగిన వారు ఈనెల 31 లోపు దరఖాస్తు చేసుకోవాలని అలుగునూరు సిఓఇ




ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు, పూర్తి వివరాలకోసం ఈక్రిందినంబర్9173373495 18ద్వారాసంప్రదించండి.

## ఎన్టీఆర్ కుఘనంగా నివాళులు అర్పించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ వెంకట్రావు





జనసముద్రం న్యూస్ మే 28 బ్యూరో
చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం

మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి జయంతి సందర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

భద్రాచలంలో కూనవరం రోడ్డులో లిస్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 102వ జయంతి సందర్భంగా వారి విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గ్రూప్-1,గ్రూప్-2 కు ఎన్నికైన తాండూరు యువకుడు

- అభినందించిన బార్ కౌన్సిల్ సభ్యులు
- సన్మానించిన సంఘాల నాయకులు,బంధు మిత్రులు

జనసముద్రం ప్రతినిధి తాండూరు మే28)

శభాష్ కురువ క్రాంతి కుమార్ తాండూరుకి చెందిన యువకుడిని పలువురు అభినందించారు.తాండూర్ కి చెందిన ప్రముఖ న్యాయవాది కురువ గోపాల్ కుమారుడు కురువ క్రాంతి కుమార్ ఇటీవలె జరిగిన గ్రూప్-1,గ్రూప్-2లో రెండు పోస్టులలో ఉద్యోగాలకు పరీక్షలు రాసాడు.తాండూరుకి చెందిన క్రాంతి కుమార్ గ్రూప్-1, గ్రూప్-2 రెండు పోస్టులకు ఉద్యోగాలు సాదించాడు.

తాజాగా ఆయా విభాగాలలో రెండు ఉద్యోగాలకు ఎంపీకయ్యాడు.తాండూరు ప్రాంతం నుంచి గ్రూప్-1 పోస్టుకు ఎంపీకవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బుధవారం క్రాంతి కుమార్ ను బార్ కౌన్సిల్ సభ్యులు చలకాని వెంకట్ యాదవ్



అభినందించారు.అధేవిదంగా బిసి సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్,సయ్యద్ షకూర్,అరుణ్‌రాజ్,తదితరులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేసారు.

## సైకో డీఈవో ఎట్టకేలకు సరెండర్ ఉపాధ్యాయ లోకం హర్షం



Sri Ch.V.S. Janandhan Rao
District Educational Officer



జనసముద్రం జమ్మికుంట (టౌన్)
న్యూస్ ప్రతినిధి: 28 మే

తెలంగాణ రాష్ట్రంలోని విద్యాశాఖలో విద్యాశాఖకు మచ్చ తెచ్చే విధంగా కరీంనగర్ జిల్లా మాజీ విద్యా శాఖఅధికారి(మాజీడీఈవో)సి. హెచ్. వి. ఎస్. జనార్దన్ రావు మహిళా ఉపాధ్యాయులను కించపరిచే విధంగా అసభ్య పదజాలంతో, నోటి దురుసుతో ఇటీవల ఐదు రోజుల ఉపాధ్యాయ శిక్షణా శిబిరంలో మాట్లాడడం జరిగింది.

ఐదు రోజుల ఉపాధ్యాయ శిక్షణా ముగింపు కేంద్రంలో ఓ "సైకో" లా బిహేవియర్ (ప్రవర్తన) చేయడం సబ్బండ ఉపాధ్యాయ వర్గాలలో చర్చనీయాంశంగా మారింది.

కెపాసిటీ బిల్డింగ్ వృత్యంతర శిక్షణా శిబిరానికి సంబంధంలేని అంశాలతో అసభ్య పదజాలంతో, కాలయాపన తో వ్యవహరించడం విద్యాశాఖ కు మచ్చ తెచ్చేలా ఉందని టి. జి. బి. టి. యఫ్. రాష్ట్ర అధ్యక్షుడు రాం. రాజయ్య మాట్లాడుతూ ఆవేదన వ్యక్తం చేశారు.

డీఈవో కార్యాలయం లోపలికి రావాలంటే చెప్పులు విడిచి లోపలికి రావాలని కండిషన్లు (కట్టుబాట్లు) పెట్టడం మరో ఎత్తు.

డిఈవో కార్యాలయంలో నైట్ వాచ్మెన్ మృతి చెందడం పలు అనుమానాలకు దారి తీసింది.

సమాచార హక్కు చట్టం (ఆర్. టి. ఐ) ద్వారా డీఈవో విద్యార్హత సర్టిఫికెట్లు, సర్వీస్ బుక్ వివరాలు, పుట్టిన తేదీ,డీఈవో కార్యాలయానికి మంజూరు కాపాడిన నిధులు, తీర్మానాలు, యూసీ లు, ప్రభుత్వ వాహనం నెంబరు, పెట్రోల్/ డీజిల్ బిల్లు రసీదులు, టూర్ డైరీతదితరఅంశాలనుకోరితేప్రశ్నించేఉపాధ్యాయుడు రాం. రాజయ్య ను తీవ్ర అణచివేతకు గురి చేయడం మరో ఎత్తు. డిఈఓ కార్యాలయంలో సమయం, సందర్భం లేకుండా శాలువాలతో డీఈవో కు సన్మానం, బోకేలు, మెమెంటోలు, ఆన్ డ్యూటీ ల పేరుతో డీఈవో కార్యాలయానికి వచ్చిన వారిని వెనుకేసుకురావడం మరో విశేషం.

పలువురు టీచర్లను చిన్న చిన్న కారణాలతో మెమోలుజారీచేస్తూపైశాచికఆనందం పొందుతూ... సస్పెండ్ చేయడం తిరిగి పునర్ నియామకం చేయడంలో భారి ఎత్తున వసూళ్లు చేసిన ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం విధితమే.

కరీంనగర్ జిల్లాలో నాలుగు సంవత్సరాలుగా పాతుకుపోయి పలు ప్రైవేట్ పాఠశాలల కు రెన్యువల్ నిమిత్తం భారీ మొత్తంలో చేతులు మారినట్లు ఆరోపణలు కూడా ఉపాధ్యాయ సబ్బండ వర్గాలలో గుసగుసలు నెలకొన్నాయి.

కరీంనగర్ జిల్లాలోని ఆవాస ప్రాంతమైన ఓ మండల విద్యాశాఖ అధికారి చే వసూళ్లు చేయడం ఆనవాయితీ గా కొనసాగింది.

విద్యా శాఖలో స్ట్రాంగ్ టీచర్ అనే పేరుతో వింత వింత ప్రొసీడింగ్ లు తీయడం మతిభ్రమించే దిశగా అడుగులు వేయడం గమనార్హం.

మాజీ డీఈవో తన ప్రధాన అనుచరులను ప్రశ్నించే గొంతుక ఉపాధ్యాయుడు రాం. రాజయ్య పై ఉసిగొల్పడం చేస్తూ ఉంటారు.

ఈ అంశాలపై విజిలెన్స్ విచారణ జరిపి మాజీ డీఈవోజనార్ధన్ రావు ను ను "సస్పెండ్" చేయాలని "డిమాండ్" చేస్తున్నాను.

## ప్రభుత్వ పెన్షనర్ల ను సత్కరిస్తున్న దృశ్యం

జనసముద్రం న్యూస్ మే 28 హుజూర్నగర్
నియోజకవర్గం అలవాల రవికుమార్

వచ్చే నెల రెండవ తారీకు నాటికి ఉద్యోగులు, ఉపాధ్యాయుల,పెన్షనర్లసమస్యలు పరిష్కరించకుంటే తెలంగాణ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రత్యక్ష చర్యకు దిగేందుకు సిద్ధంగా ఉన్నామని సూర్యాపేట జిల్లా ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అధ్యక్షులు నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం హుజూర్నగర్ పెన్షనర్ల కార్యాలయంలో సామూహిక జన్మదిన వేడుకలు జరిగాయి.

ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల ఐదు డిఏలు పెండింగ్లో ఉంచటం సిగ్గుచేటు అయిన విషయంగా పరిగణించారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇన్ని డిఏలు పెండింగ్లో పెట్టలేదని పేర్కొన్నారు. ఉద్యోగులకు తక్షణమే హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. బేసిక్ లో ఒక శాతం డబ్బు ఇచ్చేందుకు ఉద్యోగులు సిద్ధంగా ఉన్నప్పటికీ ప్రభుత్వం హెల్త్ కార్డులు ఇవ్వటానికి ఎందుకు వెనుకడుతుందో చెప్పాలని కోరారు. ప్రతినెల పెన్షనర్లు జన్మదిన వేడుకలు జరుపుకోవటం వల్ల మానసిక ప్రశాంతత ఉంటుందన్నారు. పెన్షనర్ల ఒంటరితనానికి బానిసలు కారాదన్నారు. సామాజిక కార్యక్రమాల్లో విరివిగా పాల్గొని జ్ఞాపక శక్తిని పెంచుకోవాలన్నారు. సామాజిక కార్యక్రమాలలో పాల్గొంటేనే ప్రజల మన్నన పొందుతారని అన్నారు. పెన్షనర్ల సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సంఘ కార్యాలయాల్లో మౌలిక అవసరాలు తీర్చుకునేందుకు ప్రతి పెన్షనర్ భాగస్వామ్యం కావాలని కోరారు. హుజూర్నగర్ మండల పెన్షనర్ల సంఘం గౌరవ అధ్యక్షులు అంకతి అప్పయ్య మాట్లాడుతూ పెన్షనర్లకు సొంత భవనం ఉండటం వల్లనే అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో వచ్చే నెల రైతు సదస్సు నిర్వహించాలని కోరారు. రైతుల బాధలు తెలుసుకునే బాధ్యత పెన్షనర్ల పై కూడా ఉందన్న విషయాన్ని మర్చిపోరాదన్నారు. పెన్షనర్లు ఎం బి దేవదానం ,పోలిశెట్టి మోహన్ రావు, ఊస రవికుమార్, కే రాజరత్నం, పి పురుషోత్తం, ఆర్ నరసయ్య, కె ధనమ్మలు జన్మదిన వేడుకలు జరుపుకున్న వారిలో ఉన్నారు. వీరికి శాలువలు, మెమెంటోళ్ళతో ఘనంగా సత్కరించారు.



కార్యక్రమానికి సంఘం అధ్యక్షులు చెన్న సోమయ్య అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం నాయకులు కొప్పుల వీరారెడ్డి, ఎం ఎస్ ఎన్ రాజు, మొయినుద్దీన్, లక్ష్మారెడ్డి, ధర్మోరి వెంకటేశ్వర్లు,తాటి ప్రభాకర్ రెడ్డి, ఉషా పురుషోత్తం, లలిత, రామలక్ష్మి, తెరెసా, కోటయ్య, జక్కుల వెంకటేశ్వర్లు, వేముల వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, పి ఎల్ ఎన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యమైన విత్తనాలు మాత్రమే రైతులకు విక్రయించాలి: బోనకల్లు ఎస్సై వెంకన్న



జనసముద్రంన్యూస్,
ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి:

నాణ్యమైన విత్తనాలు మాత్రమే రైతులకు విక్రయించాలని నకిలీలు అంటగడితే కేసులు నమోదుచేస్తామనిబోనకల్లు ఎస్సై వెంకన్న అన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు వైరా ఏసీపీ రహెమాన్ పర్యవేక్షణలో వ్యవసయశాఖ ( ఏ ఓ) వినయ్,(ఏ ఇ వో) హరికృష్ణ తో కలసి మండలంలోనివిత్తనాలు& ఎరువుల దుకాణాలలో, గోడౌన్లలోసంయుక్తంగాఅకస్మికతనిఖీలు చేపట్టారు. దుకాణాల్లో ఉన్న విత్తనాల స్టాక్ వివరాలను, ఎరువులు, పురుగు మందులను పరిశీలించారు. విత్తనాలకు సంబంధించిన బిల్లు పుస్తకాలు, డెలివరి చలాన్‌లను, మార్కెటింగ్ అగ్రిమెంట్, వచ్చిన స్టాక్, విత్తనాల విక్రయ రిజిస్టర్, లాట్ రిజిస్టర్, రైతు విక్రయ రిజిస్టర్, లైసెన్స్ సక్రమంగా వున్నాయ లేదా అని పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా పకడ్బంది చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎవరైనా ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నాసి రకం, నకిలీ విత్తనాలు అంటగట్టి రైతులను మోసం చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదన్నారు.రైతులు సైతంవిత్తనాలుకొనుగోలు సమయంలో అప్రమత్తత పాటిస్తూకొనుగోలురశీదుతీసుకోవాలనిసూచించారు. డీలర్లు, ఫెర్టిలైజర్ షాపు యజమానులు రైతులకు నకిలీ, కాలం చెల్లిన విత్తనాలు, ఎరువులు, నిషేధిత పురుగు మందులు విక్రయిచవద్దని, రైతులకు నష్టం కలిగేలా వ్యవహారించవద్దని అన్నారు. మార్కెట్ లో నకిలీ విత్తనాల విక్రయం జరుగకుండా టాస్క్ ఫోర్స్ బృందాలనిరంతరంపర్యవేక్షణవుంటుందనితెలిపారు . కొంతమంది దళారులు ముఠాలుగా ఏర్పడి, తక్కువ డబ్బుకు విత్తనాలు ఇస్తామని ఆశ చూపి రైతులను మోసం చేస్తారని, ఇటువంటి వారిపై గ్రామాల్లో సైతం నిఘా పెట్టామని తెలిపారు. నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే మండల వ్యవసాయశాఖ అధికారికి గాని స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# కరీంనగర్ జిల్లా నూతన డీఈఓ గా ఎస్. మొండయ్య బాధ్యతల స్వీకరణ.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ఉపాధ్యాయుల ఉమ్మడి కృషి అవసరం.

జనసముద్రం న్యూస్,మే28
జమ్మికుంట (టౌన్) ప్రతినిధి:

కరీంనగర్‌జిల్లానూతన జిల్లా విద్యాశాఖ అధికారిగా ఎస్. మొండయ్య బుధవారం రోజున ఎట్టకేలకు బాధ్యతలు స్వీకరించారు.

కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం డైట్ ప్రిన్సిపాల్‌గావిధులునిర్వహిస్తున్నఎస్.మొండయ్యకు అదనపు బాధ్యతలు అప్పగించడం జరిగింది.

దీంతో కరీంనగర్ డీఈఓ ఆఫీసులో బాధ్యతలు స్వీకరించడంతోఉపాధ్యాయులలో ఆనందోత్సవాలు మిన్నంటాయి.

పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు డీఈవో కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి "అభినందనలు" తెలియజేశారు.





ఈ సందర్భంగా నూతన డీఈవో ఎస్. మొండయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నమోదు సంఖ్య పెంచేందుకు ఉపాధ్యాయుల ఉమ్మడి కృషి అవసరమని తెలిపారు.

ఉపాధ్యాయుల చేతిలోనే విద్యార్థుల భవిష్యత్తు నెలకొందని అభిప్రాయపడ్డారు. ఉపాధ్యాయుల సమస్యలను, పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.

ఉపాధ్యాయులతో,ఉపాధ్యాయసంఘాలతో, డీఈవో ఆఫీస్‌సిబ్బందితోమమేకమైబాధ్యతలనుపకడ్బందీగా నిర్వహిస్తామని ఈసందర్భంగా గుర్తు చేశారు.

# పశువుల అక్రమ రవాణా నివారణకు అప్రమత్తంగా ఉండాలి

## కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్

చొప్పదండి, మే 28 (జనసముద్రం న్యూస్)::

కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ గారు బుధవారం నాడు చొప్పదండి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్నకొండ గ్రామ శివారులో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ చెక్ పోస్ట్ ను అక్రమ పశువుల రవాణా నివారణకు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ గారు చెక్ పోస్ట్ వద్ద విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ప్రతి గూడ్స్ వెహిక లను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. అక్రమంగా పశువుల రవాణా జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని సూచించారు. విధులను నిర్వర్తించేటప్పుడు వ్యక్తిగత భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో



ఆర్నకొండ పోలీస్ చెక్ పోస్ట్ ను ఆకస్మిక తనిఖీ చేసిన సీపి

రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్, చొప్పదండి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రదీప్ కుమార్, చొప్పదండి ఎస్సై మామిడాల సురేందర్, ప్రొబేషనరీ ఎస్సై మనీషా తో పాటు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల హృదయాలలో ఎన్టీఆర్ స్థిరస్థాయిగా నిలిచిపోయారు:జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

## ఎన్టీఆర్ జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి జిల్లా ఎస్పీ

(జనసముద్రం న్యూస్)::.పుట్టపర్తి, మే,28:

తెలుగుప్రజల హృదయాలలో ఎన్టీఆర్ స్థిరస్థాయిగా నిలిచిపోతాడని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు బుధవారం పుట్టపర్తి పట్టణంలోని సాయి ఆరామం నందు ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 102 జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

**ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ** స్వర్గీయ ఎన్టీఆర్ జయంతిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించడం జరిగిందన్నారు.

స్వర్గీయ ఎన్టీఆర్ రైతు కుటుంబంలో జన్మించి అంచెల అంచెలగా ఎదిగిన వ్యక్తి ఎన్టీఆర్ గారు అని అన్నారు. ప్రతి పేద ప్రజల కోసం రెండు రూపాయలకే కిలో బియ్యం ప్రవేశపెట్టిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని పేర్కొన్నారు.

ఎన్టీఆర్ రాజకీయంగా ప్రవేశం తరవాత పేద ప్రజలు ఆత్మవిశ్వాసం కోల్పోకుండా ప్రజలలో ధైర్యం నింపారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు పనిచేయాలని ఆయన సూచించారు. ఆత్మగౌరవానికి చిహ్నంగా నిలవడం తోపాటు తెలుగుసినీరంగంలో చెరగని ముద్ర వేయడమేగాక రాజకీయ రంగం ద్వారా ప్రజలకు ఆయన చేసిన ఎనలేని సేవలకు గుర్తుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి యేటా మే 28న ఆయన జయంతిని రాష్ట్ర వేడుకగా జరపాలని నిర్ణయించింది.ఆంధ్రప్రదేశ్






రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆయన సామాజిక న్యాయం, వికేంద్రీకరణమరియుప్రజా-కేంద్రీకృత పరిపాలన, అన్నిటికంటే ముఖ్యంగా పేదలందరికీ పక్కఇళ్ళ నిర్మాణం,రెండు రూపాయలకే కిలో బియ్యం వంటి అనేక మార్గదర్శక సంక్షేమ పథకాలకు ఎన్టిఆర్ శ్రీకారం చుట్టారు. అంతేగాక తెలుగు జాతి గౌరవాన్నిజాతీయఅంతర్జాతీయస్థాయికితీసుకువెళ్ళ డంలో ఎన్టి రామారావు ఎంతో కృషి చేశారు.

శ్రీసత్యసాయిజిల్లాలో హిందూపురం నియోజకవర్గం లో పలు పర్యాయాలు గెలిచి ముఖ్యమంత్రిగా ఉన్నాడని తెలిపారు. తండ్రి ఆస్తిలో మహిళలకు హక్కు ఉండే విధంగా కృషి చేశాడు. తెలిపారు. మండల వ్యవస్థను ప్రవేశపెట్టిన ఘనత అతనికి దక్కింది. పట్వారి వ్యవస్థను రద్దు చేశాడు.

అనంతరం ఎస్పీ మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీ రామారావు మంచి పరిపాలన దక్షుడని పేర్కొన్నారు తెలుగు భాష పైన మంచి పట్టు కలిగిన వ్యక్తిని కొని ఆడారు 1983లో టిడిపి పార్టీ స్థాపించి కొద్ది నెలల్లోని ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించాడని పేర్కొన్నారు సాంఘిక వసతి గృహాలను, గురుకులాలను ప్రవేశపెట్టిన మహనీయుడని తెలిపారుఆత్మగౌరవానికి చిహ్నంగా నిలవడం తోపాటు తెలుగు సినీ రంగంలో చెరగని ముద్ర వేయడమేగాక రాజకీయ రంగం ద్వారా ప్రజలకు ఆయన చేసిన ఎనలేని సేవలకు గుర్తుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి యేటా మే 28న ఆయన జయంతినిరాష్ట్రవేడుకగా జరపాలని నిర్ణయించింది. అంతకుమునుపు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, డి ఆర్ డిఏపిడినరసయ్య,సోముకోటి ఆది, వై శ్రీనివాసులు, నారాయణ, శంకర, ఎమ్మార్వో కళ్యాణ్ చక్రవర్తి, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ హైదరాబాద్ రహదారిపై వాహన తనిఖీలు.

## పదిమందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు.

మే 28 (జనసముద్రంన్యూస్ చింతపల్లి).

చింతపల్లిమండల పరిధిలోని నాగార్జునసాగర్ హైదరాబాద్ రహదారిపై బుధవారం గోడుకొండల రిజర్వాయర్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు ఈ తనిఖీలలో పదిమందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయబడ్డాయి. ఈ సందర్భంగా చింతపల్లి ఎస్సై రామ్మూర్తి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపిన మైనర్లకు వాహనాలు అప్పగించిన మోటార్ వెహికల్ చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు



# కలెక్షన్ కింగ్ గా మారిన డిప్యూటీ కమిషనర్ రామాంజనేయులు

## ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన బి ఎం ఇ యూ నాయకులు

జనసముద్రం న్యూస్ హైదరాబాద్:

జిహెచ్ఎంసి సర్కిల్ 15 డిప్యూటీ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్నటువంటి శ్రీ రామాంజనేయులు రెడ్డి, అవినీతికి పాల్పడుతున్నాడని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చీఫ్ సెక్రటరీ ఆఫ్ తెలంగాణ, ప్రిన్సిపల్ సెక్రటరీ ఆఫ్ తెలంగాణ కు భాగ్యనగర్ మున్సిపల్ బిహెచ్ఎంసి ఎంప్లాయిస్ యూనియన్ ఫిర్యాదు చేశారు. సర్కిల్ నెంబర్.15, జి.హెచ్.యం.సి. యందు పనిచేయుచున్న డిప్యూటీ కమీషనర్ రామాంజనేయులు రెడ్డి సర్కిల్ పరిధిలో భవన నిర్మాణదారుల వద్దకు వెళ్లి,డెబ్రీస్ (బిల్డింగ్ వెస్ట్ మెటీరియల్) విషయంలో వసూళ్లకు పాలుపడుతూ, భవన నిర్మాణ దారులను భయపెడుతున్నారు, అక్రమాలకు పాల్పడుతున్నారు. మామూళ్లు వసూలు చేసుకుంటూ. సర్కిల్ 15 పరిదిలోని నిర్మితమవుతున్న భవనాల యొక్క యజమానులను తన వద్దకు పంపమని టౌన్ ప్లానింగ్ సిబ్బందిని ఒత్తిడి చేస్తున్నారు అని ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే తన లాగిన్లో ఉన్న భవన నిర్మాణాల పర్మిషన్ ఫైల్స్ అప్రూవల్ చేయడానికి ఆయా భవన నిర్మాణాల యజమానులు వస్తేనే





సంబంధిత ఫైల్స్ క్లియర్ చేస్తున్నారు అని అన్నారు. ఇట్టి విషయములో కార్యాలయ సిబ్బంది చాల ఇబ్బంది పడుతున్నారు అని అన్నారు. ఇట్టి విషయములో తగిన విచారణ జరిపి డిప్యూటీ కమీషనర్, సర్కిల్ నెంబర్ 15, పై తగిన చర్యలు తీసుకోగలరని, వారి అవినీతి అక్రమాలను దృష్టిలో పెట్టుకొని వారిని వారి యొక్క మాతృ సంస్థకు సాగనంపాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ, చీఫ్ సెక్రటరీ తెలంగాణ వారికీ ఫిర్యాదు చేసామన్నారు.

# రేషన్ బియ్యం పంపిణీ పై డీలర్లతో సమీక్ష



జనసముద్రం న్యూస్ జైపూర్ మే 28:

రాష్ట్ర ప్రభుత్వం జూన్ నెలలో ఒకేసారి మూడు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యాన్ని ప్రజలకు అందజేయాలని ఆదేశించినందున జైపూర్ మండలం రేషన్ డీలర్లతో బుధవారం రోజున జైపూర్ తహసిల్దార్ వనజా రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు, తహసిల్దార్ వనజ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం డీలర్లు లబ్ధిదారులకు బియ్యం అందజేయాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ తిరుపతి, రెవెన్యూ సిబ్బంది అపర్ణ, శిల్పా, రజిత, రేషన్ డీలర్లు పాల్గొన్నారు

# పలు వివాహ శుభకార్యాలకు హాజరైన జిల్లా

## కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు

జనసముద్రం న్యూస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతి నిది:

కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు డాక్టర్ కొట రాంబాబు జిల్లావ్యాప్తంగా పర్యటించారు. పర్యటనలో భాగంగా మొదటిగా మధిర లోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్ నందు జరుగుతున్న గద్దల అభిలాష్, మెర్సీ ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికిశుభాకాంక్షలుతెలియజేశారు.

అనంతరం ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామంలో దోమాందుల సామేలు కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో బొల్లెపోగు సత్యానందం, కంచెపోగు లాజరు,శ్రీను, మోదుగు సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి సీఐగా ప్రదీప్ కుమార్

చొప్పదండి(జనసముద్రం న్యూస్):

చొప్పదండి సర్కిల్‌ఇన్స్పెక్టర్ గా ఏ. ప్రదీప్ కుమార్ ను నియమిస్తూ మల్టీ జోన్ 1 ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేయాగ వారు బుధవారం నాడు బాధ్యతలు చేపట్టారు. 2009 బ్యాచ్ కు చెందిన ప్రదీప్ కుమార్, గతంలో ఆదిలాబాద్ రూరల్, పెద్దపల్లి, కరీంనగర్ రూరల్ లో పని చేశారు. ఐజి కార్యాలయంలో అటాచ్డ్ ఉన్న ప్రదీప్ కుమార్ ను చొప్పదండికి బదిలీ పై వచ్చారు. వారు మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు చట్టానికి కట్టుబడి ఉండాలన్నారు.




# మదనపల్లిలో సినిమా థియేటర్లు తనిఖీ చేసిన రెవెన్యూ





జనసముద్రం న్యూస్, మదనపల్లి, 28 మే 2025:-

మదనపల్లెలో బుధవారం రెవెన్యూ అధికారులు ఆపరేషన్ చేపట్టి స్థానిక రవి, సునీల్, సాయి చిత్ర థియేటర్లను తనిఖీచేశారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలతో తహసిల్దార్ ధనంజయులు సిబ్బందితో కలసి స్థానికంగా ఉండే సినిమా థియేటర్లలో సోదాలు జరిపారు తీసుకున్న సేఫ్టీ మెజర్స్, సరైన సదుపాయాలు లేని థియేటర్స్ వివరాల సేకరణ, క్యాంటీన్స్‌లో ధరల పట్టిక, ప్రేక్షకులకి ఏ రేటుకు టికెట్లు అమ్ముతున్నారన్న దానిపై ఆరాతీశారు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram